ఈవీఎం గోదాంను పరిశీలించిన కలెక్టర్

నిజామాబాద్ అర్బన్, జూన్ 4 (ఆంధ్రజ్యోతి): నగరంలోని వినాయక్ నగర్‌లోగల ఈవీఎం గోదాంను కలెక్టర్ రాజీవ్‌గాంధీ హన్మంతు, అదనపు కలెక్టర్ కిరణ్‌కుమార్‌లు బుధవారం పరిశీలించారు. నెలవారి తనిఖీలలో భాగంగా రాజకీయ పార్టీ ప్రతినిధుల సమక్షంలో ఈవీఎం గోదాం సీల్‌ను తెరిచారు. ఈ సందర్భంగా ఈవీఎం, బ్యాలెట్ యూనిట్, కంట్రోల్ యూనిట్లు, ఎన్నికల సామగ్రిని భద్రపరిచిన గదులను, సీసీ కెమెరాలను పరిశీలించారు. పకడ్బందీగా భద్రత నిర్వహించాలని సిబ్బందిని ఆదేశించారు.

రైతు సమస్యల పరిష్కారం కోసమే సదస్సులు

● ఏఎంసీ చైర్మన్ ముప్ప గంగారెడ్డి

మోపాల్, జూన్ 4 (ఆంధ్రజ్యోతి): రైతులు ఎదుర్కొంటున్న సమస్యలు పరిష్కరించేందుకే కాంగ్రెస్ ప్రభుత్వం భూభారతి రెవెన్యూ సదస్సులను ఏర్పాటు చేసిందని నిజామాబాద్ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ ముప్ప గంగారెడ్డి అన్నారు. బుధవారం మండలంలోని అమ్రాబాద్, ముదక్‌పల్లి గ్రామాల్లో జరిగిన భూభారతి రెవెన్యూ సదస్సులో గంగారెడ్డి ముఖ్య అతిథిగా మాట్లాడారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి రాగానే ధరణి తొలగించి భూభారతిని తీసుకొచ్చి రైతులకు ప్రయోజనం చేకూరేలా సదస్సులను ఏర్పాటు చేశారన్నారు. రైతు సంక్షేమం కాంగ్రెస్ ప్రభుత్వం కోసం అనేక సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టిందని తెలిపారు.



వినతిపత్రం స్వీకరిస్తున్న చైర్మన్ గంగారెడ్డి

ఈ కార్యక్రమంలో తహసీల్దార్ రామేశ్వర్, పార్టీ మండల అధ్యక్షుడు సాయరెడ్డి, నాయకులు రాజేష్, ముత్యంరెడ్డి, ఈదుళ్ల సాయిలు, ఈశ్వర్ నాయక్, శ్రీను, సాయిరెడ్డి, ఏరా సాయిలు, క్రాంతి, సుమన్, రెవెన్యూ అధికారులు, తదితరులు పాల్గొన్నారు.



నల్లూర్‌లో రెవెన్యూ అధికారులకు సూచనలు ఇస్తున్న కలెక్టర్

భూ భారతితో సమస్యల పరిష్కారం

● కలెక్టర్ రాజీవ్‌గాంధీ హన్మంతు

ముప్కాల్, బాల్కొండ, జూన్ 4 (ఆంధ్రజ్యోతి): భూ భారతితో రైతులు ఎదుర్కొంటున్న భూ సమస్యలకు శాశ్వత పరిష్కారం లభిస్తుందని కలెక్టర్ రాజీవ్‌గాంధీ హన్మంతు అన్నారు. బుధవారం మండలంలోని నల్లూర్, బాల్కొండ మండలంలోని కిసాన్‌నగర్ గ్రామాలలో నిర్వహించిన భూభారతి రెవెన్యూ సదస్సులో ఆయన రైతులతో మాట్లాడారు. భూసమస్యలను అడిగి తెలుసుకున్నారు. రైతుల దరఖాస్తులను స్వీకరించి సమస్యలను పరిష్కరించేలా రెవెన్యూ బృందాలకు మార్గనిర్దేశం చేశారు. రిజిస్ట్రేషన్ ప్రక్రియ, హెల్ప్ డెస్క్, దరఖాస్తుల స్వీకరణ కౌంటర్ వద్ద సదుపాయాలు, సిబ్బంది పనితీరును ఆయన పరిశీలించారు. ఒక రైతు ఒక దరఖాస్తులో రెండు మూడు రకాల భూసమస్యలను పేర్కొవచ్చని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆర్మూర్ ఆర్డీవో రాజాగౌడ్, ముప్కాల్ తహసీల్దార్ ముంతాజ్నొద్దీన్, రెవెన్యూ సిబ్బంది, రైతులు పాల్గొన్నారు.

జక్రాన్‌పల్లిలో..

జక్రాన్‌పల్లి: రైతుల భూసమస్యలను పరిష్కరించడానికి ప్రభుత్వం భూభారతి రెవెన్యూ సదస్సులను నిర్వహిస్తుందని కలెక్టర్ రాజీవ్‌గాంధీ హన్మంతు అన్నారు. బుధవారం మండలంలోని పుప్పాలపల్లి, మాదాపూర్ గ్రామాల్లో భూభారతి రెవెన్యూ సదస్సులు జరిగాయి. మాదాపూర్‌లో జరిగిన రెవెన్యూ సదస్సుకు కలెక్టర్ హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రెవెన్యూ సదస్సులో సరిపోయే దరఖాస్తు ఫారాలు అందుబాటులో ఉంచాలన్నారు. దరఖాస్తులను క్షుణ్ణంగా పరిశీలిస్తు ఆన్‌లైన్‌లో జాగ్రత్తగా ఎంపిక చేయాలన్నారు. కలెక్టర్ వెంట ఆర్మూర్ ఆర్డీవో రాజాగౌడ్, జక్రాన్‌పల్లి తహసీల్దార్ కిరణ్మయి, తహసీల్దార్ సిబ్బంది ఉన్నారు. కలెక్టర్ వెంట ఆర్మూర్ ఆర్డీవో రాజాగౌడ్, జక్రాన్‌పల్లి తహసీల్దార్ కిరణ్మయి, తహసీల్దార్ సిబ్బంది ఉన్నారు.

కరెంటు స్తంభాలు లేక న్యాల్‌కల్‌వాసుల అవస్థలు

- కిందికి వేలాడుతున్న కరెంటు తీగలు
- గాలి దుమారంతో ఇబ్బందులు
- పట్టించుకోని సంబంధిత అధికారులు

7



పెరిగిన కౌలు ధరలు!

- ఉమ్మడి జిల్లాలో భూములకు భారీగా పెరిగిన కౌలు రేట్లు
- గత ఏడాది కంటే ఎకరాకు వెయ్యి నుంచి రూ.5వేల వరకు పెంపు
- సన్నరకం ధాన్యానికి బోనస్ ఇస్తుండడంతో పెంచుతున్న భూ యజమానులు
- ఇతర రైతుల్లాగానే తమకు కూడా అన్నీ ఇవ్వాలని డిమాండ్ చేస్తున్న కౌలు రైతులు

నిజామాబాద్, జూన్ 4 (ఆంధ్రజ్యోతి ప్రతినిధి): ఉమ్మడి జిల్లాలో భూముల కౌలు ధరలు భారీగా పెరిగాయి. ప్రభుత్వం సన్నరకాలకు బోనస్ ప్రకటించడంతో ఆ ప్రభావం కౌలు రైతులపై పడింది. ఈ యేడు వ్యవసాయ భూములను కౌలుకు తీసుకునే రైతులపై అదనంగా రూ.5వేల వరకు భారం పడుతోంది. క్వింటాలుకు బోనస్ రూ.500 చెల్లిస్తుండడంతో రైతులు కూడా రేట్లు పెంచి భూములను కౌలుకు ఇస్తున్నారు. మంజీరా, గోదావరి నదిపరీవాహక ప్రాంతంతోపాటు శ్రీరాంసాగర్, నిజాంసాగర్ ఆయకట్టులో ఉన్న భూములకు కౌలు రేట్లు భారీగా పెరిగాయి. ఏటా పెరుగుతున్న దిగుబడి, ధాన్యానికి డిమాండ్ ఉండడంతో రైతులు కూడా కౌలు ఎక్కువైనా పెట్టి భూములను తీసుకుంటున్నారు. ఇప్పటికే కౌలు ఒప్పందాలు చేసుకున్న రైతులు ఆరుతడి పంటలతో పాటు నాట్లు వేసేందుకు ఏర్పాట్లు చేసుకుంటున్నారు. ప్రభుత్వం కౌలు రైతులను ఆదుకుంటామని ప్రకటించినా ఇప్పటి వరకు మాత్రం ఎలాంటి చర్యలు చేపట్టలేదు. కౌలు రైతులను అధికారికంగా ఉమ్మడి జిల్లాలో గుర్తించి గుర్తింపుకార్డులను ఇవ్వలేదు.

11లక్షల ఎకరాల సాగు అంచనా

ఉమ్మడి జిల్లా పరిధిలో వ్యవసాయ శాఖ అధికారుల లెక్కల ప్రకారం మొత్తం 11లక్షల ఎకరాల వరకు సాగవుతుందని అంచనా వేశారు. వానాకాలం సాగు ఆరంభమవుతుండగా కౌలు రైతులు మాత్రం పదిహేను రోజులుగా రైతులతో ఒప్పందాలను చేసుకుంటున్నారు. ఉమ్మడి జిల్లా పరిధిలో గతంతో పోల్చుకుంటే ఈ ఏడాది కౌలు ధర పెరిగింది. మెట్ట ప్రాంతాల్లో ఒకటి నుంచి రెండు వేల వరకు ఎకరానికి పెరగగా, రెండు పంటలు పండే ఆయకట్టు పరిధిలో 5వేల వరకు పెరిగింది. నిజాంసాగర్, శ్రీరాంసాగర్ ఆయకట్టు పరిధిలో ఎకరం 40వేల వరకు కౌలు ఒప్పందాలు జరుగుతున్నాయి. ముఖ్యంగా మంజీర పరీవాహక ప్రాంతమైన కోటగిరి, పోతంగల్, వర్ని, మోస్రా, బోధన్, నవీపేట, రేంజల్ మండలాల పరిధిలో ఈ కౌలు భారీగా ఉంది. నందిపేట, డొంకేశ్వర్ మండలాల పరిధిలోని ఇదే విధమైన కౌలు రేట్లు పెరిగాయి. ఈ మండలాల పరిధిలో గత సంవత్సరం 35వేల వరకు ఎకరం భూమికి కౌలు ఉండగా ప్రస్తుతం సంవత్సరానికి 40వేలకు పెరిగింది. బీర్కూర్, నస్రుల్లాబాద్, నిజాంసాగర్ ప్రాంతంలో కూడా ఇదే విధమైన రేట్లు ఉన్నాయి. రేంజల్ మండలం పరిధిలో ఒక పంటకు గతంలో 70కిలోల ధాన్యం బస్తాలు 10 ఒప్పందం కాగా ఈ సంవత్సరం 12బస్తాలకు జరుగుతుంది. కామారెడ్డి డివిజన్ పరిధిలోని సదాశివనగర్, దోమకొండ, బిక్కనూర్, గాంధారి, తాడ్వాయి, మాచారెడ్డి, బీబీపేట్, లింగంపేట, ఎల్లారెడ్డి, మద్నూర్, పెద్దకొడప్‌గల్, జుక్కల్ మండలాల పరిధిలో మెట్ట ప్రాంతాలు ఉండడం వల్ల కౌలు రేట్లు 15వేల నుంచి 20వేల వరకు ఉంది. ఈ ప్రాంతాల్లో వర్షాలపై

మిగతా 8వ పేజీలో...

బోనస్‌తో కౌలు రైతులకు ఇబ్బందులు..

: రాంబాబు, కౌలురైతు, శేషాద్రిఫారం



ప్రభుత్వం బోనస్ ఇవ్వడం వల్ల కౌలు రైతులకు ఇబ్బందులు ఎదురవుతున్నాయి. సన్నరకాలకు ఈ బోనస్ ప్రకటించడంతో రైతులు కౌలు ధరలను ఎక్కువగా పెంచారు. కౌలు పెట్టుబడులు పెరగడం వల్ల తీవ్ర ఆర్థిక ఇబ్బందులు ఎదురవుతున్నాయి. ఇతర పనులు చేసే పరిస్థితి లేక తప్పనిసరి పరిస్థితుల్లో భూములను కౌలుకు తీసుకుని వ్యవసాయం చేస్తున్నాం.

ఈయేడు కౌలు ధరలు భారీగా పెరిగాయి

: సాంబశివరావు, కౌలు రైతు, హెగ్డోలి



ఈయేడు భూములకు కౌలు ధరలను భారీగా పెంచారు. గతంలో ఎకరాకు 30నుంచి 35వేలు ఉండగా ప్రస్తుతం 35నుంచి 40వేలకు పెంచారు. సన్నరకాలకు క్వింటాలుకు రూ.500బోనస్ ఇస్తుండడంతో ఈ ధరలను భారీగా పెంచారు. పెట్టుబడులు పెరుగుతున్నా కౌలు రైతులకు మాత్రం ఇబ్బందులు ఎక్కువవుతున్నాయి.

కౌలు రైతులను ఆదుకోవాలి..

:గంగాధర్, కౌలు రైతు, తాడ్‌బిలోలి, రెంజల్



నాలుగేళ్లుగా వర్షాలు బాగా పడుతుండడంతో వరిసాగు పెరిగింది. రైతులు కూడా ఎక్కువగా భూములను కౌలుకు తీసుకుని వ్యవసాయం చేస్తున్నారు. నేను కూడా నాసొంత భూమితోపాటు 20ఎకరాలు కౌలుకు తీసుకున్నాను. గత సంవత్సరం కంటే రెండు బస్తాలు ఎకరాకు అదనంగా ఇస్తా కౌలు ఒప్పందాన్ని చేసుకున్నాం. ప్రభుత్వం ఇచ్చిన మాట ప్రకారం కౌలు రైతులను ఆదుకోవాలి.



నేడు జిల్లాలో కవిత పర్యటన

- సీహెచ్ కొండూర్‌లో నిర్వహించనున్న బ్రహ్మోత్సవాలలో పాల్గొననున్న కవిత
- బీఆర్ఎస్ క్యాడర్‌లో నెలకొన్న ఉత్కంఠ
- ఎమ్మెల్సీని బీఆర్ఎస్ నేతలు కలిసేనా?

నిజామాబాద్, జూన్ 4 (ఆంధ్రజ్యోతి ప్రతినిధి): బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కవిత గురువారం జిల్లాలో పర్యటించనున్నారు. బుధవారం రాత్రే ఆమె నగరంలోని తన స్వగృహానికి చేరుకున్నారు. గురువారం నందిపేట మండలం సీహెచ్ కొండూర్‌లోని శ్రీరాజ్యలక్ష్మీ సమేత లక్ష్మీ నరసింహా స్వామి ఆలయ బ్రహ్మోత్సవాల్లో ఆమె పాల్గొననున్నారు. ఈ సందర్భంగా జాగృతి కార్యకర్తలు ఏర్పాట్లు చేస్తుండగా.. బీఆర్ఎస్ క్యాడర్‌లో మాత్రం ఉత్కంఠ నెలకొంది. పలు అంశాలపై పార్టీ అధ్యక్షుడు కేసీఆర్‌కు రాసిన లేఖ బయటకు రావడం దుమారం రేపింది. ఆ లేఖపై ఆమె స్పందించడంతో పాటు పలుఆరోపణలు చేసింది. సొంతంగా జాగృతి కార్యాలయాన్ని ఏర్పాటు చేసి కమిటీలను నియమించింది. ఈ క్రమమంలో కవిత జిల్లాలో పర్యటిస్తుండటంతో క్యాడర్‌తో పాటు నేతల్లో చర్చ మొదలైంది. జిల్లాలోని పలు ప్రాంతాల్లో ఆమె పర్యటించనుండటంతో బీఆర్ఎస్ నేతలు పాల్గొంటారా? ఆమెను కలుస్తారా? అనే చర్చ కొనసాగుతోంది. జాగృతి కార్యకర్తలు మాత్రం ఆమె జిల్లాలో రెండు లేదా మూడు రోజుల పాటు ఉండనుండటంతో అన్ని రకాల ఏర్పాట్లు చేస్తున్నారు. ఆమె నిజామాబాద్‌లోని స్వగృహంలో రెండు లేదా మూడు రోజుల పాటు ఉండి జాగృతి ఆధ్వర్యంలో నిర్వహించే కార్యక్రమాల్లో పాల్గొనే విధంగా ఏర్పాట్లను చేస్తున్నట్లు తెలుస్తోంది. పార్టీలో కీలక నేతగా ఉండటంతో పాటు ఎమ్మెల్సీగా ఉన్న ఆమె తన తండ్రి పార్టీ అధ్యక్షుడు కేసీఆర్‌కు రాసిన లేఖ బయటకు రావడంతో వివాదాస్పదమైంది. ఆ లేఖను కావాలనే బయటకి లీక్ చేశారని ఆమె ఆరోపించారు. తనకు సంబంధించి తన తండ్రి పార్టీ అధ్యక్షుడు కేసీఆర్‌యే ముఖ్యమైన నేత అని ప్రకటించారు. జాగృతి కార్యక్రమాల్లో నిమగ్నం కావడంతో పాటు ప్రత్యేక కార్యాలయాన్ని హైదరాబాద్‌లో ఏర్పాటు చేశారు. కమిటీలను నియమించడం తో పాటు కార్యక్రమాల్లో పాల్గొంటున్నారు. ఆమె కాళేశ్వరం కమిషన్ నోటీసులు కేసీఆర్‌కు ఇవ్వడంతో దానిపైన ఆమె బుధవారం హైదరాబాద్‌లో ధర్నా నిర్వహించారు. ప్రభుత్వాన్ని నిలదీశారు. లేఖ బయటకు వచ్చినప్పటి నుంచి పార్టీ క్యాడర్ స్పందించలేదు. జిల్లాకు చెందిన ఎమ్మెల్యే, మాజీ ఎమ్మెల్యేలు ఎలాంటి స్పందన ప్రకటించలేదు. పార్టీ క్యాడర్ కూడా ఎవరూ బయటకు వచ్చి మాట్లాడ లేదు. ఇందల్వాయి మాజీ ఎంపీపీ మినహా ఏ నేతలు మద్దతును తెలుపలేదు. గతంలో పలు కార్యక్రమాల్లో పాల్గొనేందుకు హైదరాబాద్‌కు వెళ్లి ఎమ్మెల్సీని కలిసి వచ్చిన నేతలు కూడా లేఖ బయటకు వచ్చిన తర్వాత ఏర్పడిన పరిణామాలను బట్టి ఎవరూ మాట్లాడలేదు. హైదరాబాద్‌కు వెళ్లి కలవలేదు. బీఆర్ఎస్ అధిష్టానం నుంచి వచ్చిన ఆదేశాలకు అనుగుణంగా పార్టీ నేతలు స్పందించడం లేదు.

బీఆర్ఎస్ క్యాడర్‌లో మొదలైన చర్చ..

జిల్లాలో గురువారం నుంచి ఎమ్మెల్సీ కవిత పలు కార్యక్రమాల్లో పాల్గొననున్న నేపథ్యంలో బీఆర్ఎస్ క్యాడర్‌లో చర్చ మొదలైంది. జిల్లాలో ఆమె ఎక్కడెక్కడ పాల్గొంటుందో తెలుసుకోవడంతో పాటు ఆ కార్యక్రమానికి వెళ్లాలా వద్దా అని సందిగ్ధంలో పార్టీ నేతలు ఉన్నారు. ఎమ్మెల్యే, మాజీ ఎమ్మెల్యేలతో పాటు ఇతర నేతల నుంచి వచ్చే సూచనల బట్టే వారు బయటపడే అవకాశం కనిపిస్తుంది. తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ వేడుకల్లో ఎమ్మెల్యే ప్రశాంత్‌రెడ్డితో పాటు జిల్లా అధ్యక్షు డు, మాజీ ఎమ్మెల్యే జీవన్‌రెడ్డి, ఆర్టీసీ మాజీ చైర్మన్, మాజీ ఎమ్మెల్యే బాజిరెడ్డి గోవర్ధన్‌తో కలిసి ఇతర నేతలు పాల్గొన్నారు. ఎమ్మెల్సీ లేఖపై ఆమె స్పందించిన తర్వాత ప్రస్తుతం జిల్లాలో పర్యటించనున్న కవితను కలుస్తారా ? లేదా అనే చర్చ కొనసాగుతోంది. పార్టీ హైకమాండ్ నుంచి వచ్చిన సూచనలకు అనుగుణంగా ఇప్పటి వరకు పార్టీ నేతలు ఎమ్మెల్సీపైన ఎలాంటి ప్రకట నలు చేయలేదు. కాగా, కవిత పర్యటనకు సంబంధించి మండల స్థాయికి చెందిన కొంతమంది నేతలకు సమాచారం ఇచ్చినట్లు తెలుస్తోంది.

కూచిపూడిలో అవార్డు పొందిన విభాశ్రీకి కలెక్టర్ అభినందన



నిజామాబాద్ అర్బన్, జూన్ 4 (ఆంధ్రజ్యోతి): ఏపీలోని పల్నాడు జిల్లా చిల్కలూరు పేటలో జరిగిన 40వ జాతీయ స్థాయి నవరస శాస్త్రీయ సంగీత నాట్య కళారూపాల పోటీలో పాల్గొని కూచిపూడి నృత్య విభాగంలో ప్రత్యేక జ్యూరీ నాట్యమయూరి అవార్డు పొందిన నగర వాసి విభాశ్రీని కలెక్టర్ రాజీవ్‌గాంధీ హన్మంతు అభినందించారు. కలెక్టరేట్‌లో బుధవారం ఆయనను కలువగా మెమోంటో ఇచ్చి అభినందనలు తెలిపారు. కరణం శ్రీనివాస్ నేతృత్వంలో పదేళ్ల విభాశ్రీ కూచిపూడి నృత్యాన్ని నేర్చుకుంటుంది. ఆమెతో పాటు ఆమె తల్లిదండ్రులు విజయ్‌కుమార్, ప్రసన్నలను కూడా కలెక్టర్ అభినందించారు.



ధ్రువీకరణ పత్రం చూపుతున్న దృశ్యం

అధికారుల కృషి వల్లే పెరిగిన బ్యాంకు ఆడిట్ స్కోర్

● డీసీసీబీ చైర్మన్ కుంట రమేష్‌రెడ్డి

నిజామాబాద్ అర్బన్, జూన్ 4 (ఆంధ్రజ్యోతి): బ్యాంకు అధికారుల కృషి వల్ల సహకార బ్యాంకు ఆడిట్ స్కోర్ 90 శాతానికి చేరిందని డీసీసీబీ చైర్మన్ కుంట రమేష్‌రెడ్డి అన్నారు. జిల్లా కేంద్ర సహకార బ్యాంకు కార్యాలయంలో బుధవారం పాలకవర్గ సమావేశాన్ని నిర్వహించారు. బ్యాంకు చరిత్రలోనే ఇప్పటి వరకు ఇంత స్కోర్‌ను సాధించలేదన్నారు. అధికారుల కృషి వల్ల రుణాల వసూళ్లు పెరిగాయని అన్నారు. ఖాతాదారులకు సేవలు అందించడంతో పాటు రుణాలు ఇచ్చి వసూళ్లకు కూడా ముందుండటం వల్ల సాధ్యమైందన్నారు. బ్యాంకు నిర్వాహణ, ఖాతాదారులకు

మిగతా 8వ పేజీలో...



మాట్లాడుతున్న అర్బన్ ఎమ్మెల్యే ధన్‌పాల్ సూర్యనారాయణ

మోదీని అభాసుపాలు చేయాలనే కుట్రలు: ధన్‌పాల్

సుభాష్‌నగర్, జూన్ 4 (ఆంధ్రజ్యోతి): ఆపరేషన్ సిందూర్‌పై ప్రతిపక్షాలు ప్రధాని మోదీని అభాసు పాలుచేయాలనే కుట్రలు చేస్తున్నాయని అర్బన్ ఎమ్మెల్యే ధన్‌పాల్ సూర్యనారాయణ అన్నారు. జిల్లా కేంద్రంలోని బీజేపీ కార్యాలయంలో బుధవారం వికసిత్ భారత్ అమృతకాలం పేరిట కేంద్ర బీజేపీ ప్రభుత్వం 11సంవత్సరాల సుపరిపాలన, పేదల సంక్షేమం అంశాలపై పార్టీ జిల్లా అధ్యక్షుడు దినేష్ కులచారి అధ్యక్షతన కార్యశాల నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా అర్బన్ ఎమ్మెల్యే ధన్‌పాల్ సూర్యనారాయణ హాజరై మాట్లాడారు. పదకొండేళ్లుగా ప్రధాని మోదీ నాయకత్వంలో కేంద్ర ప్రభుత్వం దేశాన్ని అభివృద్ధి పథంలో నడిపిస్తుందన్నారు. పేదల సంక్షేమం, పారదర్శక పాలన, సమగ్ర అభివృద్ధి లక్ష్యాలుగా పనిచేస్తుందన్నారు. ఉజ్వల్ యోజన, ఆయుష్మాన్ భారత్, స్వచ్ఛభారత్, జన్‌ధన్ యోజన లాంటి పథకాలు కోట్లాది మంది ప్రజల జీవితాలను మార్పు తీసుకొచ్చాయన్నారు. దేశ భద్రత విషయంలో బీజేపీ ప్రభుత్వ పట్టుదలను తప్పుబట్టే ప్రయత్నం విఫలమవుతుందన్నారు. కార్యకర్తలు పార్టీ కోసం కష్టపడితే రానున్న ఎన్నికల్లో సర్పంచ్, ఎంపీటీసీ, జడ్పీటీసీలుగా గెలిచే అవకాశం ఉంటుందన్నారు. బూతు స్థాయి నుంచి కార్యకర్తలు కష్టపడాలన్నారు. కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షుడు నాగోళ్ల లక్ష్మీనారాయణ, కో కన్వీనర్ రాంచందర్, కలిగోట గంగాధర్, రూరల్ కన్వీనర్ పద్మారెడ్డి, జిల్లా కార్యదర్శి గంగోనే సంతోష్, సుధాకర్ చారి, మాజీ కార్పొరేటర్లు మాస్టర్ శంకర్, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

బక్రీద్ పండుగను ప్రశాంత వాతావరణంలో జరుపుకోవాలి

● బోధన్ ఏసీపీ శ్రీనివాస్



శాంతి కమిటీ సమావేశంలో మాట్లాడుతున్న దృశ్యం

బోధన్‌రూరల్,జూన్4(ఆంధ్రజ్యోతి): బక్రీద్ పండుగను ప్రజలు ప్రశాంత వాతావరణంలో జరుపుకోవాలని బోధన్ ఏసీపీ శ్రీనివాస్ అన్నారు. బుధవారం సాయంత్రం మైనారిటీ పెద్దలతో బోధన్ పట్టణ సీఐ కార్యాలయంలో శాంతి కమిటీ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బక్రీద్ పండుగను ప్రశాంత వాతావరణంలో జరుపుకోవాలని, ఎవరికి ఇబ్బందులు కలగకుండా చూడాలని ఆయన పేర్కొన్నారు. కుల, మతాలకు అతీతంగా పండుగలను ప్రశాంత వాతావరణంలో జరుపుకోవాలన్నారు. ఈ సమావేశంలో బోధన్ సీఐ వెంకట నారాయణ, ఎంఐఎం పార్టీ అధ్యక్షులు మీర్ ఇలియాజ్ అలీ, మైనారిటీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

6 నుంచి బడిబాట నిర్వహించాలి: ఎంఈవో



సమావేశంలో మాట్లాడుతున్న మండల విద్యాశాఖ అధికారి

బోధన్‌రూరల్,జూన్4(ఆంధ్రజ్యోతి): ఈ నెల 6వ తేది నుంచి ప్రొఫెసర్ జయశంకర్ బడిబాట కార్యక్రమంలో ప్రభుత్వ ఉపాధ్యాయులు పాల్గొని విజయవంతం చేయాలని బోధన్ మండల విద్యాశాఖ అధికారి నాగయ్య అన్నారు. బుధవారం బోధన్ పట్టణ, మండలంలోని ప్రభుత్వ, ప్రాథమిక, ప్రాథమికోన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులతో ఉప విద్యాశాఖ అధికారి కార్యాలయంలో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత విద్యాసంవత్సరం కంటే ఈ విద్యా సంవత్సరం విద్యార్థుల సంఖ్య ఎక్కువగా నమోదు చేయుటకు ఉపాధ్యాయులందరు కృషి చేయాలన్నారు. పాఠశాల పునర్ ప్రారంభం రోజున విద్యార్థిని, విద్యార్థులకు పాఠ్య పుస్తకాలు, యూనిఫామ్స్ అందజేయాలని పేర్కొన్నారు. ప్రొఫెసర్ జయశంకర్ బడిబాట కార్యక్రమంలో గ్రామాలలో ఉండే యువకులను గ్రామ పెద్దల సహకారంతో ప్రతి ఇంటిని సందర్శిస్తూ ప్రభుత్వం కల్పిస్తున్న వసతుల గురించి వివరిస్తూ విద్యార్థుల సంఖ్య పెంచుటకు ఉపాధ్యాయులు కృషి చేయాలన్నారు.ఒకటో తరగతిలో చేరే విద్యార్థి, విద్యార్థులకు సామూహికవిద్యాభ్యాసం నిర్వహించాలన్నారు. ఈ కార్యక్రమంలో అమ్దాపూర్ కాంప్లెక్స్ హెచ్ఎం సూర్యకుమార్, రత్నాకర్, బాయ్స్ హైస్కూల్‌కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు ఆరీఫొద్దీన్, మండలంలోని హెచ్ఎం, సీఆర్‌పీలు, ఎంఐఎస్ నగేష్, తదితరులు పాల్గొన్నారు.

ఎత్తొండలో కంటి వైద్య శిబిరం

కోటగిరి,జూన్4(ఆంధ్రజ్యోతి): కోటగిరి మండలంలోని ఎత్తొండ గ్రామంలో బుధవారం లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో ఉచిత కంటి వైద్య శిబిరం ఏర్పాటు చేశారు. ఈ శిబిరంలో 75మందికి కంటి వైద్య పరీక్షలు నిర్వహించారు. 15మందికి మోతిబిందు ఉన్నట్లు గుర్తించి శస్త్ర చికిత్స నిమిత్తం బోధన్ లయన్స్ ఆసుపత్రికి రిఫర్ చేశారు. ఈ కార్యక్రమంలో వైద్యులు అజయ్, లయన్స్ సభ్యులు హన్మంత్ రావు, అనిల్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.



నీలాలో రెవెన్యూ సదస్సును పరిశీలిస్తున్న సబ్ కలెక్టర్



ఇస్సాపల్లిలో దరఖాస్తు చేసుకుంటున్న రైతులు



అమీనాపూర్‌లో రెవెన్యూ సదస్సు నిర్వహిస్తున్న డీటీ శ్రీకాంత్

భూ సమస్యల పరిష్కారం కోసమే రెవెన్యూ సదస్సులు

● బోధన్ సబ్ కలెక్టర్ వికాస్ మహతో

రెంజల్,జూన్4(ఆంధ్రజ్యోతి): ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా ఏర్పాటు చేసిన రెవెన్యూ సదస్సులు భూ సమస్యల పరిష్కారం కోసమేనని బోధన్ సబ్ కలెక్టర్ వికాస్ మహతో అన్నారు. బుధవారం మండలంలోని నీలా గ్రామంలో నిర్వహించిన రెవెన్యూ సదస్సును ఆయన పరిశీలించారు. రైతుల సమస్యలను నేరుగా అడిగి తెలుసుకున్నారు. ప్రభుత్వం రైతుల కోసమే భూసమస్యల పరిష్కారం దిశగా రెవెన్యూ సదస్సులను నిర్వహించడం జరుగుతుందని, గ్రామాల్లోని రైతులు తమ అభ్యంతరాలు రెవెన్యూ సదస్సులో పరిష్కరించుకోవచ్చని ఏమైనా సమస్యలు ఉంటే తహసీల్దార్ దృష్టికి తీసుకువస్తే సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామన్నారు. ఆయన వెంట తహసీల్దార్ శ్రావణ్ కుమార్, ఆర్ఐ రవికుమార్ తదితరులున్నారు.

ఆర్మూర్‌రూరల్: ఆర్మూర్ మండలంలోని ఇస్సాపల్లి,ఖానాపూర్ గ్రా మాలలో బుధవారం రెవెన్యూ సదస్సులు నిర్వహించారు. ఈ సందర్భంగా తహసీల్దార్ సత్యనారాయణ మాట్లాడుతూ రైతులు రెవెన్యూ సదస్సులను సద్వినియోగం చేసుకొని తమ భూసమస్యలను పరిష్కరించుకోవాలన్నారు. ఇస్సాపల్లిలో 43 దరఖాస్తులు, ఖానాపూర్‌లో 50 దరఖాస్తులు రాగా వాటిని పరిశీలించి సమస్య పరిష్కారానికి కృషి చేస్తామన్నారు. ఈకార్యక్రమంలో డిప్యూటీ తహసీల్దార్ సుజాత, రెవెన్యూ సిబ్బంది పాల్గొన్నారు.

భిక్కనూరు: ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా గ్రామగ్రామాన చేపడుతున్న రెవిన్యూ సదస్సులను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని భిక్కనూరు తహసీల్దార్ సునీత అన్నారు. బుధవారం రెండవరోజు మండలంలోని అంతంపల్లి మల్లుపల్లి గ్రామాల్లో రెవిన్యూ సదస్సును నిర్వహించారు. ఈ సందర్భంగా తహసీల్దార్ మాట్లాడుతూ భూభారతి చట్టంతో భూసమస్యలను పరిష్కారం అవుతాయని, భూ సమ స్యలు ఉన్న వారు తప్పకుండా సదస్సులకు హాజరై సమస్యలను పరిష్కరిం చుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో నాయబ్ తహసీల్దార్ రోజ, ఆర్ఐ బాలయ్య, సిబ్బంది పాల్గొన్నారు.

వేల్పూర్: ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా నిర్వహిస్తున్న రెవెన్యూ సదస్సుల ద్వారానే భూసమస్యలు పరిష్కారం అవుతాయని వేల్పూర్ తహసీల్దార్ శ్రీనివాస్, డీటీశ్రీకాంత్ అన్నారు. బుధవారం మండలంలోని అమీనాపూర్, సాహెబ్‌పేట్ గ్రామాలలో రెవెన్యూ సదస్సులు నిర్వహించారు. ఈ సందర్భంగా తహసీల్దార్, డీటీ వారు మాట్లాడుతూ ప్రభుత్వ నిబంధనలకు అనుగుణంగా రైతుల నుంచి భూసమస్యలకు సంబంధించిన దరఖాస్తులు స్వీకరిస్తున్నామన్నారు.వాటిని క్షుణ్ణంగా పరిశీలించి సమస్యలు పరిష్కరిస్తామన్నారు. అమీనాపూర్‌లో 6, సాహెబ్‌పేట్‌లో 5 దరఖాస్తులు వచ్చాయన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్ఐ గోపాల్, రెవెన్యూ సిబ్బంది శేఖర్, మహేష్, అలేఖ్య, శ్రీనివాస్, శారా, ప్రజ్ఞ, ఉమ, తుల్సి నాయక్, కార్యదర్శి విజేందర్ పాల్గొన్నారు.

కమ్మర్‌పల్లి: రైతులు తమ భూములకు సంబంధించిన సమస్యలను పరిష్కరించుకునే నిమిత్తం రాష్ట్ర ప్రభుత్వం గ్రామాల్లో రెవెన్యూ సదస్సులు నిర్వహిస్తున్నదని ఈసదస్సులను రైతులు సద్వినియోగం చేసుకోవాలని కమ్మర్‌పల్లితహసీల్దార్ ప్రసాద్ అన్నారు. బుధవారం రెండోరోజు కమ్మర్‌పల్లి మండలం ఇనాయత్ నగర్ గ్రామంలో రెవెన్యూ సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగాదీర్ఘకాలంగా ఉన్న వ్యవసాయ భూముల సమస్యల పరిష్కారం నిమిత్తం ఈ సదస్సులు ఎంతో ఉపయోగపడతాయన్నారు. రైతులు తమ వ్యవసాయ భూములకు సంబంధిచిన సమస్యలను పరిష్కరించుకునేందుకు రెవెన్యూ సదస్సులు వేదికగా ప్రభుత్వం అవకాశం కల్పించిందన్నారు. ఇందులో భాగంగా ఇనాయత్ నగర్ గ్రామంలోనిర్వహించిన రెవెన్యూ సదస్సులో రెండోరోజు 174 దరకాస్తులు స్వీకరించినట్లు తెలిపారు. ఇందులో అసైండ్ భూముల కొనుగోలు(పిఓటీ), సాదాబైనామాలపై పట్టా భూముల కొనుగోలు, మరణించినవారి పట్టాల పేర్ల మార్పిడి, పట్టేదార్ పాసుబుక్కుల్లో తప్పుల సవరణ తదితర సమస్యలకు సంబంధించినవి ఉన్నట్లు తెలిపారు. సదస్సుకు హాజరకాని రైతులు నేరుగా తహసీల్దార్ కార్యాలయానికివచ్చి దరకాస్తులు చేసుకోవచ్చని తెలిపారు. ఈకార్యక్రమంలో మార్కెట్ కమిటీ డైరెక్టర్ రాములునాయక్, శరత్ ఏఆర్ఐ ప్రదీప్‌గ్రామ కాంగ్రెస్ అధ్యక్షుడు అనిల్, విడిసీ అధ్యక్షుడు రామకృష్ణకార్యదర్శిసిబ్బంది, రైతులు రైతులు పాల్గొన్నారు.

కోటగిరి: కోటగిరి, పోతంగల్ మండలాల్లోని కల్లూర్, వల్లభాపూర్ గ్రామాలలో బుధవారం రెవెన్యూ సదస్సులు నిర్వహించారు. కల్లూర్‌లో 29దరఖాస్తులు రాగా వల్లభాపూర్‌లో 10దరఖాస్తులు వచ్చినట్లు తహసీల్దార్ గంగాధర్ తెలిపారు. భూసమస్యల శాశ్వత పరిష్కారం కోసం ఏర్పాటు చేసిన రెవెన్యూ సదస్సులను రైతులు సద్వినియోగం చేసుకోవాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో ఉప తహసీల్దార్ అజీజ్, మధు, ఆర్ఐ సయ్యద్ హుస్సేన్ తదితరులు పాల్గొన్నారు.

నవీపేట: మండలంలోని నందిగామ, అల్జాపూర్, అబ్బాపూర్(ఎం)లలో బుధవారం రెవెన్యూ సదస్సులు నిర్వహించారు. నందిగామలో 17, అల్జాపూర్‌లో 6 రెవెన్యూ సమస్యల దరఖాస్తులు రాగా అబ్బాపూర్(ఎం)లో ఒక్క దరఖాస్తు కూడా రాలేదు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ వెంకట రమణ, నాయబ్ తహసీల్దార్ రంజిత్, దేవిసింగ్ తదితరులున్నారు.

సీజనల్ వ్యాధుల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

● వైద్య సిబ్బంది సమయపాలన పాటించాలి ● జిల్లా మలేరియా అధికారి డాక్టర్ తుకారాం రాథోడ్



సమావేశంలో మాట్లాడుతున్న దృశ్యం

బోధన్‌రూరల్,జూన్4(ఆంధ్రజ్యోతి): సీజనల్ వ్యాధుల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని. వైద్యాధికారులు, సిబ్బంది సూచనలు తప్పకుండా పాటించాలని జిల్లా మలేరియా అధికారి డాక్టర్ తుకారాం రాథోడ్ అన్నారు. బుధవారం బోధన్ పట్టణంలో డివిజన్ స్థాయి వైద్య అధికారులకు, పర్యవేక్షణ సిబ్బంది సమీక్ష సమావేశం నిర్వహించారు. బోధన్ డివిజన్ స్థాయిలో కీటక జనిత వ్యాధులు, నివారణ, నియంత్రణలో భాగంగా తీసుకోవాల్సిన జాగ్రత్తలను వివరించారు. ప్రతి పీహెచ్‌సీ, యూపీహెచ్‌సీ రాపిడ్ రెస్పాన్స్ టీమ్ అందుబాటులో ఉండాలని తెలియజేశారు. హైరిస్క్ ఏరియాలో పక్కాగా నియంత్రణ, నివారణ కార్యక్రమాలు చేపట్టాలన్నారు. ప్రతిరోజు పారామెడికల్ సిబ్బంది సమయపాలన పాటించాలని, ప్రతి ఒక్కరు ప్రతి రోజు ఆన్ డ్యూటీలో ఉండాలన్నారు. గ్రామాలలో నీటి నిల్వ ప్రాంతాలను గుర్తించి సంబంధిత డిపార్ట్‌మెంట్‌లకు తెలియజేయాలని నీటి నిల్వ ప్రాంతాలలో ఆయిల్ బాల్స్ తప్పకుండా వేయాలని సూచించారు. డెంగ్యూ కేసులు అదుపులో ఉండే విధంగా చర్యలు తీసుకోవాలని డెంగ్యూ కేసులు నమోదైన వెంటనే వైద్య శిబిరాలు ఏర్పాటు చేయాలన్నారు. జ్వ పీడితులను గుర్తించాలన్నారు. యాక్షన్ ప్లాన్ ప్రకారం ప్రతి రోజు కార్యక్రమాలు నిర్వహించాలని, అన్ని ఆన్‌లైన్ కార్యక్రమాలు సకాలంలో పూర్తి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ డీఎంహెచ్‌వో డాక్టర్ సమత, డివిజన్ స్థాయి వైద్య అధికారులు, ఆరోగ్య పర్యవేక్షణ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

'రేషన్ షాపుల్లో 5కిలోల బియ్యాన్ని కేంద్ర ప్రభుత్వమే ఇస్తుంది'

బోధన్‌రూరల్,జూన్4(ఆంధ్రజ్యోతి): రేషన్ షాపుల్లో ప్రజలకు ఇచ్చే 6కిలోల బియ్యంలో 5కిలోల బియ్యాన్ని కేంద్ర ప్రభుత్వమే ఇస్తుందని ఒక కిలో మాత్రమే రాష్ట్ర ప్రభుత్వం ఇస్తుందని బీజేపీ నాయకులు ఆరోపించారు. బుధవారం పట్టణంలోని శర్బత్ కెనాల్ తదితర రేషన్ షాపులలో కేంద్ర ప్రభుత్వం అందిస్తున్న 5కిలోల బియ్యం గురించి ప్రజలకు వివరించారు. ఈ సందర్భంగా బీజేపీ పట్టణ అధ్యక్షులు పసులోటి గోపికిషన్ మాట్లాడుతూ రాబోయే వర్షాకాలాన్ని దృష్టిలో ఉంచుకుని ప్రజలు ఇబ్బందులు పడకుండా కేంద్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు ప్రజలకు మూడు నెలల బియ్యాన్ని రేషన్ షాపుల ద్వారా ఇవ్వాలని నిర్ణయించిందన్నారు. ఈ కార్యక్రమంలో బీజేపీ నాయకులు మాసిని వినోద్, రాజులదేవి పవన్, గౌతంగౌడ్, లింగం, కృష్ణ, పణి, విజయ్, కిరణ్, శ్రీకాంత్, సికేందర్ సింగ్, రోహిత్ చారి పాల్గొన్నారు.



బియ్యాన్ని తూకం చేసి ఇస్తున్న బీజేపీ నాయకులు

నేడు సబ్ జూనియర్ హాకీ జిల్లా జట్టు ఎంపిక

ఆర్మూర్ రూరల్, జూన్4 (ఆంధ్రజ్యోతి): ఆర్మూర్ పట్టణంలోని మినీ స్టేడియంలో గురువారం ఉదయం 8 గంటలకు సబ్ జూనియర్ పురుషుల హాకీ జిల్లా జట్టును ఎంపిక చేయనున్నట్లు జిల్లా హాకీ సంఘం అధ్యక్షుడు విశాఖ గంగారెడ్డి, ప్రధాన కార్యదర్శి సదామస్తుల రమణ తెలిపారు. ఎంపిక పోటీలలో పాల్గొనే క్రీడాకారులు హాకీ ఇండియా ఐడీ, ఆధార్ కార్డుతో హాజరు కావాలన్నారు. క్రీడాకారులు 1-1-2009 తరువాత జన్మించినవారై ఉండాలన్నారు. జిల్లా జట్టుకు ఎంపికైన క్రీడాకారులు ఈనెల 9వ తేదీ నుంచి ఆదిలాబాద్‌లో నిర్వహించనున్న సబ్ జూనియర్ పురుషుల అంతర్‌జిల్లాల హాకీ టోర్నమెంట్‌లో పాల్గొంటారన్నారు.

కొనసాగుతున్న రేషన్ సన్నబియ్యం పంపిణీ

బాల్కొండ, జూన్ 4 (ఆంధ్రజ్యోతి): బాల్కొండ మండలంలోని గ్రామాల్లో రేషన్ డీలర్లు మూడు నెలలకు సంబంధించిన రేషన్ బియ్యం పంపిణీ చేస్తున్నారు. రేషన్ బియ్యం పంపిణీ సక్రమంగా కొనసాగేలా అధికారులు ఏర్పాటు చేశారు. జూన్, జూలై, ఆగస్టు నెలలకు సంబందించిన రేషన్ బియ్యాన్ని ఒక్కొక్కరికి 6 కిలోల చొప్పన మూడు నెలలకు సంబందించిన రేషన్ సన్నబియ్యాన్ని రేషన్ డీలర్లు పంపిణీ చేస్తున్నారు.

పశువులకు జబ్బవాపు వ్యాధి నిరోధక టీకాలు



మదన్‌పల్లిలో పశువులకు టీకాలు వేస్తున్న దృశ్యం

మాక్లూర్, జూన్ 4 (ఆంధ్రజ్యోతి): మండలంలోని మదన్‌పల్లి గ్రామంలో పశుసంవర్థక శాఖ ఆధ్వర్యంలో పశువులకు గొంతువాపు, జబ్బవాపు, గొర్రెలకు చిటుకురోగం వ్యాధి నివారణ టీకాలు వేసినట్లు పశువైద్యాధికారులు బుధవారం డాక్టర్ కిరణ్‌దేశ్‌పాండే, డాక్టర్ ఉమమతాహేర్‌లు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తొలకరి వర్షాల కారణంగా పశువులలో గొంతువాపు వ్యాధి వచ్చి అతి జ్వరంతో శ్వాస ఇబ్బంది ఏర్పడుతుందని, ఆవులలో జబ్బదగ్గర వాపు వచ్చి జ్వరంతో నడవలేక ఇబ్బంది పడుతుందని తెలిపారు. కావున రైతులు సకాలంలో టీకాలు వేసుకోవాలని వారు సూచించారు. ఈ కార్యక్రమంలో పశువైద్య సిబ్బందితో పాటు రైతులు పాల్గొన్నారు.

హంగర్గ ఫారంలో ఉచిత వైద్య శిబిరం

కోటగిరి,జూన్4(ఆంధ్రజ్యోతి): పోతంగల్ మండలంలోని హంగర్గ ఫారం గ్రామంలో బుధవారం ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు. పోతంగల్ గ్రామానికి చెందిన స్టార్ హాస్పటల్ ఆధ్వర్యంలో 70మందికి సాధారణ వైద్య పరీక్షలు నిర్వహించారు. రోగులకు అవసరమైన మందులను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో వైద్యులు ఇర్ఫాన్, అఖిల్, మాజీ సర్పంచ్ ఏజాజ్ ఖాన్, సభ్యులు సురేష్ తదితరులు పాల్గొన్నారు.

తాళం వేసిన ఇంట్లో చోరీ

ఆర్మూర్ టౌన్, జూన్4 (ఆంధ్రజ్యోతి): మున్సిపల్ పరిధిలోని యోగేశ్వర్ కాలనీలో బుధవారం తాళం వేసివున్న ఇంట్లో గుర్తు తెలియని దొంగలు చోరికి పాల్పడినట్లు ఎస్‌హెచ్‌వో సత్యనారాయణ తెలిపారు. యోగేశ్వర్ కాలనీలో నివాసం ఉంటున్న అమర్‌నాథ్ శనివారం ఇంటికి తాళం వేసి వేరే గ్రామానికి వెళ్లగా గుర్తు తెలియని దొంగలు తాళంను పగులకొట్టి ఇంట్లో ఉన్న బీరువాను తెరచి 13 గ్రాముల బంగారం, 11వేల రూపాయలు దొంగిలించారని బాధితుడు ఫిర్యాదు చేయడంతో కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్‌హెచ్‌వో తెలిపారు.

ఇరిగేషన్ స్థలంలో అక్రమ వేసిన షెడ్డును తొలగించాలి

నవీపేట,జూన్4(ఆంధ్రజ్యోతి): మండలంలోని ఫత్తేనగర్‌లో ఇరిగేషన్ స్థలంలో అక్రమ వేసిన షెడ్డును వెంటనే తొలగించాలని పలువురు రైతులు బుధవారం కోరారు. అలీసాగర్ డీ50/10/5 ఉప కాలువ పక్కన ఇటీవల అక్రమంగా రేకుల షెడ్డును వేశారని వారు పేర్కొన్నారు. ఈ విషయంపై ఇరిగేషన్ అధికారులు వెంటనే స్పందించి తగిన చర్యలు తీసుకోవాలని రైతులు కోరారు.

కూలిన గోడకు రేకులతో నిర్మాణం



గోడకు రేకులను అమర్చిన దృశ్యం

రుద్రూరు,జూన్4(ఆంధ్రజ్యోతి): రుద్రూరు మండలం అంబం(ఆర్) గ్రామంలో కొన్ని రోజుల క్రితం కురిసిన అకాల వర్షానికి గ్రామానికి చెందిన గుండ్ల పాపవ్వ ఇంటి గోడ కూలిపోవడంతో హెల్పింగ్ హాండ్స్ మిత్ర బృందం ఆధ్వర్యంలో బుధవారం కూలిపోయిన గోడకు రేకులను అమర్చారు. దీంతో పాపవ్వ హెల్పింగ్ హాండ్స్ మిత్ర బృందానికి కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో హెల్పింగ్ హాండ్స్ మిత్ర బృందం సభ్యులు పాల్గొన్నారు.

ఈద్గాను సందర్శించిన అధికారులు



బోధన్‌లో గల ఈద్గాను సందర్శించిన అధికారులు

బోధన్‌రూరల్,జూన్4(ఆంధ్రజ్యోతి): బోధన్ పట్టణంలోని ఈద్గాను బుధవారం బోధన్ మున్సిపల్ కమిషనర్ వెంకట నారాయణ, తహసీల్దార్ విఠల్, మైనారిటీ నాయకులు తదితరులు ఈద్గాను సందర్శించారు. బక్రీద్ పండుగ సందర్భంగా ఈద్గాలో ప్రత్యేక ప్రార్థనల సందర్భంగా అన్ని సౌకర్యాలు చేపడతామన్నారు. ప్రజలకు ఈద్గా వద్ద అన్ని రకాల వసతులను ఏర్పాటు చేస్తామన్నారు.ఆయన వెంట పట్టణ సీఐ వెంకట నారాయణ, మున్సిపల్ డీఈ యోగేష్, ఉర్దూఘర్ చైర్మన్ బ్యాటరీ బాబా, కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు పాషామొయినోద్దీన్, మాజీ కౌన్సిలర్లు శరత్ రెడ్డి, దాము, డబ్బు, జావీద్, ఇమ్రాన్, తలారి నవీన్, ప్రమోద్ పాల్గొన్నారు.

వ్యక్తి అదృశ్యంపై కేసు నమోదు

బోధన్‌రూరల్,జూన్4(ఆంధ్రజ్యోతి): సాలూర మండలంలోని మందర్నా గ్రామానికి చెందిన ఆకాష్ అనే వ్యక్తి తన భార్య సంగీతతో గత నెల 20వ తేది నాడు రాత్రి సమయంలో బయటకు వెళ్లి వస్తానిన చెప్పి ఇప్పటి వరకు తిరిగి రాలేదని రూరల్ ఎస్సై మచ్చేందర్ రెడ్డి తెలిపారు. ఆయన తెలిపిన వివరాల ప్రకారం గోసేవార్ ఆకాష్ భార్య సంగీత బుధవారం బోధన్ పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేసిందన్నారు.తన భర్తగత 20వ తేదిన నాడు ఇంటి నుంచి వెళ్లి తిరిగి రాలేదని ఫిర్యాదు చేసిందన్నారు.ఆమెఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి అన్ని కోణాల్లో విచారణ చేపడుతున్నామన్నారు.

ముప్కాల్‌లో ఇందిరమ్మ ఇళ్లకు భూమిపూజ



ముప్కాల్‌లో ఇందిరమ్మ ఇళ్లకు భూమిపూజ చేస్తున్న ఎంపీడీవో

ముప్కాల్,జూన్ 4(ఆంధ్రజ్యోతి): ముప్కాల్ మండల కేంద్రంలో లబ్ధిదారులకు మంజూరైన ఇందిరమ్మ ఇళ్లకు బుధవారం ఎంపీడీవో నరేష్ ఆనంద్ భూమిపూజ చేశారు. ఇప్పటి వరకు 23 మంది లబ్ధిదారులకు ఇందిరమ్మ ఇళ్లు మంజూరైనట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో సెక్రటరీ మల్లేష్ యాదవ్, గ్రామ పంచాయితీ సిబ్బంది, లబ్ధిదారులు పాల్గొన్నారు.

బోధన్‌రూరల్: పేదల సొంతింటి కలను సాకారం చేస్తున్న ఘనత కాంగ్రెస్ పార్టీదేనని కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు పాషా మొయినోద్దీన్ అన్నారు. బుధవారం పట్టణంలోని పలు వార్డులలో ఇందిరమ్మ లబ్దిదారులకు భూమిపూజ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం చేపట్టిన ఇందిరమ్మ ఇళ్ల పథకాలను లబ్దిదారులు సద్వినియోగం చేసుకోవాలన్నారు. అర్హులైన ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకాలు అందుతాయన్నారు. ప్రభుత్వ నిబంధనల ప్రకారం విడతల వారిగా ఇందిరమ్మ బిల్లులు మంజూరవుతాయని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, శివాలయం కమిటీ చైర్మన్ హరికాంత్ చారి, నాయకులు శరత్ రెడ్డి,అంకుదాము, ప్రమోద్ తదితరులు పాల్గొన్నారు.

రైతు ముంగిట్లో శాస్త్రవేత్తలు

● సమగ్ర సస్యరక్షణ చర్యలు పాటించాలి
● పంట మార్పిడి చేసుకోవాలి



కారేగాంలో కరపత్రాలను ఆవిష్కరిస్తున్న దృశ్యం

మోస్రా,జూన్4(ఆంధ్రజ్యోతి): రైతు ముగింట్లో శాస్త్రవేత్తలు కార్యక్రమంలో భాగంగా చందూర్ మండల కేంద్రంలోని కారేగాం గ్రామ పంచాయతీ కార్యాలయం వద్ద ప్రాంతీయ చెరుకు, వరి పరిశోధన స్థానం రుద్రూరు శాస్త్రవేత్తలు, వ్యవసాయశాఖ సమన్వయంతో అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా కీటక శాస్త్రవేత్త ఎం.సాయి చరణ్ మాట్లాడుతూ అవసరం మేరకే రసాయన ఎరువులు వినియోగించి పంట సాగు ఖర్చు తగ్గించుకోవఅలని, పొలంలో ఎకరాకు 4-6 లింగాకర్షణ బుట్టలను అమర్చడం ద్వారా కాండం తొలుచు పురుగు యొక్క ఉధృతి ఆర్థిక పరిమితి స్థాయిని దాటినప్పుడు మాత్రమే రసాయన మందులు వినియోగించాలని సూచించారు. రైతులు రైతులు పంటను చీడపీడల నుండి రక్షించడం కోసం కేవలం రసాయన మందుల్ని విచక్షణా రహితంగా పిచికారి చేయకుండా సమగ్ర సస్యరక్షణ చర్యలు పాటించాలని సూచించారు. అసిస్టెంట్ ప్రొఫెసర్ ఎం.ప్రశాంతి మాట్లాడుతూ పంటకి సాగునీరు అవసరం మేరకు అందించాలని మొక్కలు నాటి పర్యావరణాన్ని కాపాడుకోవాలని రైతులకు సూచించారు. ఈ కార్యక్రమంలో కృష్ణారెడ్డి, విస్తరణ అధికారి దేవిసింగ్, మాజీ సర్పంచ్ చంద్రు, మాజీ కోఆపరేటివ్ సొసైటీ చైర్మన్ అంబర్ సింగ్, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్, రైతులు పాల్గొన్నారు.

ఏర్గట్ల: మండలంలోని తడపాకల్ గ్రామంలో బుధవారం ప్రాంతీయ వ్యవసాయ పరిశోధన స్థానం, వ్యవసాయ పాలిటెక్నిక్, రూద్రూర్ శాస్త్ర వేత్తలు రైతు ముంగిట్లో శాస్త్రవేత్తలు కార్యక్రమం నిర్వహించారు. అందులో భాగంగా శాస్త్రవేత మంజు భార్గవి మాట్లాడుతూ తక్కువ యూరియా అలాగే ఎరువుల వాడకం, తెగుళ్ళ పురుగు మందుల వాడకం, రశీదు తీసుకోవడం, విత్తన శుద్ధి చేసుకోవడం మొదలగు అంశాలపై రైతులకు అవగాహన కల్పించారు. ప్రస్తుతం నెలకొంటున్న వాతావరణ మార్పులను వివరిస్తూ పంట మార్పిడి సరైన ప్రణాళికతో చేస్తే రైతుకు ఎక్కువ దిగుబడి, తక్కువ ఖర్చు అలాగే భూమికి దీరకాలిక ఆరోగ్యం కలగుతుందని వివరించారు. అనంతరం రైతులు అడిగిన సందేహాలను శాస్త్రవేత్తలు నివృత్తి చేశారు. ఏవో వైష్ణవ్ రైతులకు పచ్చి రొట్టె ఎరువుల ప్రాముఖ్యత తెలిపి, ప్రభుత్వం తరఫున జనుము, జీలుగ విత్తనాలు అందుబాటులో ఉన్నాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో పశువైద్యురాలు రాజ్యలక్ష్మీ, వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ పాలెపు నర్సయ్య, ఏఈవో సాయి సచిన్, రైతులు పాల్గొన్నారు.



తడపాకల్‌లో మాట్లాడుతున్న శాస్త్రవేత్త మంజు భార్గవి

తడిపొడి చెత్తపై ప్రజలకు అవగాహన

ఆర్మూర్ టౌన్, జూన్4 (ఆంధ్రజ్యోతి):మున్సిపల్ పరిధిలోని 13, 36 వ వార్డులలో మున్సిపల్ సానిటరి ఇన్‌స్పెక్టర్ గజానంద్ బుధవారం ప్రజలకు తడి పొడి చెత్తపై అవగాహన కల్పించారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన వందరోజుల కార్యాచరణ ప్రణాళికలో భాగంగా 13, 36వ వార్డులలో పారిశుద్ధ్య పనులను చేపట్టగా మున్సిపల్ కమీషనర్ రాజు పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతీ ఒక్కరు తడిపొడి చెత్తను వేరుచేసి మున్సిపల్ ట్రాక్టర్‌కు అందజేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పర్యావరణ ఇంజనీర్ పూర్ణమౌలి, మాజీ కౌన్సిలర్లు బారడ్ రమేష్, భారతిభూషన్, వార్డు ఆఫీసర్ శివ కుమార్, నర్సయ్య, రవి, మహిళ సంఘం సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

ఏర్గట్లలో అయ్యప్ప ఆలయ 12వ వార్షికోత్సవ వేడుకలు

ఏర్గట్ల, జూన్ 4 (ఆంధ్రజ్యోతి) : మండల కేంద్రంలోని అయ్యప్ప స్వామి ఆలయ 12 వార్షికోత్సవ వేడుకలను బుధవారం అయ్యప్ప సేవా సమితీ సభ్యులు ఘనంగా నిర్వహించారు. అందులో భాగంగా ఆలయంలో స్వామి వారికి విశేష పూజలు, పంచామృత అభిషేకం, హోమం నిర్వహించారు. అనంతరం అన్నప్రసాద వితర చేశారు. ఇట్టి అన్నప్రసాద దాతగా గ్రామానికి చెందిన కమ్మరి రాజారం నారాయణ వసంత, ట్రిబుల్ ఆర్ వైన్స్ ఏర్గట్ల వారికి అయ్యప్ప సేవా సమితీ సభ్యులు జ్ఞాపికను అందజేశారు. ఈ కార్యక్రమంలో భక్తులు బద్ధం మారుతి, మగ్గిడి వెంకటేష్, బద్ధం శ్రీనివాస్ రెడ్డి, రాజారం నర్సయ్య, కూశ లింబాద్రి, రాము, సన్ని తదితరులు పాల్గొన్నారు.

సంస్థగత ఎన్నికలలో కార్యకర్తలు సైనికుల్లా పని చేయాలి

బోధన్‌రూరల్,జూన్4(ఆంధ్రజ్యోతి): రానున్న సంస్థగత ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు సైనికుల్లా పని చేయాలని కాంగ్రెస్ పార్టీ సాలూర మండల అధ్యక్షులు మందర్నా రవి అన్నారు. బుధవారం సాలూర మండలంలోని ఖాజాపూర్, మందర్నా తదితర గ్రామాలలో సంస్థాగత ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ గ్రామ కమిటీ అధ్యక్షులను ఎన్నుకోవడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు అల్లె రమేష్, మార్కెట్ కమిటీ చైర్మన్ చీల శంకర్, ఖాజాపూర్ అశోక్, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

సీతారాముల విగ్రహ ప్రతిష్ఠాపన మహోత్సవం



విగ్రహాలకు పూజలు నిర్వహిస్తున్న దృశ్యం

రెంజల్,జూన్4(ఆంధ్రజ్యోతి): మండలంలోని సాటాపూర్ గ్రామంలో నూతనంగా నిర్మించిన రామాలయంలో సీతారాముల విగ్రహాల ప్రతిష్ఠాపన కార్యక్రమాన్ని అంగరంగ వైభవంగా నిర్వహించడం జరుగుతుందని ఆలయ కమిటీ చైర్మన్ రచ్చవార్ నితిన్ అన్నారు. బుధవారం ఆలయ ప్రాంగణంలో నూతన విగ్రహాలను గ్రామంలో ప్రధాన వీధుల గుండా ఊరేగింపు నిర్వహించారు. శనివారం హంపీ పీఠాధిపతి శ్రీశ్రీ జగద్గురు విద్యారణ్య భారతి స్వామి చేతుల మీదుగా విగ్రహాలను ప్రతిష్ఠించడం జరుగుతుందన్నారు. భక్తుల సౌకర్యార్థం అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలోనే పాల్గొనేందుకు వివిధ పీఠాధిపతులతో పాటు పలుగుట్ట మంగిరాములు మహరాజ్, మల్లారం ఆశ్రమ వ్యవస్థాపకులు పిట్ల మహరాజ్‌లు హజరవుతున్నారని, కార్యక్రమాన్ని తిలకించేందుకు గ్రామస్థులు తరలిరావాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామాభివృద్ధి కమిటీ పెద్దలు, ఆలయ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

అబ్బాపూర్(బి)లో అంబేద్కర్ విగ్రహ ఆవిష్కరణ

నవీపేట,జూన్4(ఆంధ్రజ్యోతి): మండలంలోని అబ్బాపూర్(బి)లో బుధవారం అంబేద్కర్ విగ్రహ ఆవిష్కరణ కార్యక్రమం నిర్వహించారు. ఇటీవల గ్రామంలో నూతనంగా అంబేద్కర్ విగ్రహాన్ని ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో సుధాకర్, ఈశ్వర్, సంగెం శ్రీనివాస్, దేవేందర్, పరిమి కోటేశ్వర్, పాండు, రాములు, మీనా తదితరులు పాల్గొన్నారు.

ఉపాధ్యాయుల సర్దుబాటు!

- వివరాల సేకరణకు సిద్ధమైన విద్యాశాఖ
- బడిబాట తర్వాత తాత్కాలిక బదిలీలు
- సర్దుబాటును వ్యతిరేకిస్తున్న ఉపాధ్యాయ సంఘాలు


కామారెడ్డి జిల్లా విద్యాశాఖ కార్యాలయం

కామారెడ్డిటౌన్, జూన్ 4 (ఆంధ్రజ్యోతి): ప్రభుత్వ పాఠశాలల్లో ఉపాధ్యాయుల కొరతను అధిగమిస్తూ విద్యార్థుల చదువుకు ఆటంకం కల్గకుండా ఈ విద్యా సంవత్సరంలో ఉపాధ్యాయుల సర్దుబాటు చేయాలని ప్రభుత్వం నిర్ణయించింది. బోధనపై ప్రభావం చూపకుండా ఎక్కడెక్కడ ఖాళీలు ఉన్నాయో గుర్తించి సర్దుబాటు చేయనున్నారు. మిగులు పాఠశాలల నుంచి ఉపాధ్యాయుల కొరత స్కూళ్లకు సర్దుబాటు చేయడానికి డైరెక్టర్ ఆఫ్ స్కూల్ ఎడ్యుకేషన్ నుంచి ఉత్తర్వులు జారీ అయ్యాయి. సబ్జెక్టు నిర్దిష్ట అవసరాలు, పాఠశాల అవసరాలను తీర్చడం కోసం నిర్ణయాలు తీసు కోవడానికి జిల్లా స్థాయి కమిటీకి బాధ్యతలు అప్పగించారు. గిరిజన ప్రాంతాల్లోని పాఠశాలలకు సర్దుబాటు చేయకూడదనే నిబంధనలు ఉన్నాయి. సర్దుబాట్లు గిరిజన ప్రాంతంలోనే పరిమితం చేయాలని,గిరిజన ప్రాంతాల్లో కొరత ఏర్పడితే మైదాన ప్రాంతాల నుంచి వచ్చిన ఉపాధ్యాయులను నిర్దేశించిన ప్రాధాన్యత క్రమంలో సర్దుబాటు చేయవచ్చని సూచించారు.

నిబంధనలు ఇలా..

గ్రామ పంచాయతీలో మిగులు ఉపాధ్యాయులను సర్దుబాటు చేయాల్సి ఉంటుంది. ఒకే ప్రాంగణంలో రెండు ప్రాథమిక పాఠశాలలు లేదా ఒక ఉన్నత, ప్రాథమిక పాఠశాల, ఒక ప్రాథమిక పాఠశాల ఒకే ప్రాంగణంలో ఉంటే వాటిని ఒక యూనిట్‌గా పరిగణించవచ్చు. అవసరాన్ని బట్టి ఉపాధ్యాయులను సర్దుబాటు చేయాలి. ఇంకా మిగులు ఉంటే ఇతర అవసరమైన స్కూళ్లకు పంపించాలి. గ్రామపంచాయతీలో అవసరం లేకపోతే మండలం, మండల పరిధిలోని పాఠశాల సముదాయంలో అవసరం లేకపోతే మిగులు టీచర్లను అదే మండలంలోని సమీప పాఠశాల సముదాయంలో సర్దుబాటు చేయొచ్చు. పక్కనే ఉన్న మండలంలో సర్దుబాటుకు అవకాశం కల్పించారు.

బడిబాట తర్వాతే..

ప్రభుత్వ పాఠశాలలో ప్రవేశాల పెంపే లక్ష్యంగా విద్యాశాఖ బడిబాట కార్యక్రమం నిర్వహించనుంది. ఉచిత విద్య, పుస్తకాలు, దుస్తులు, మధ్యాహ్న భోజనం వంటి అంశాలపై ఉపాధ్యాయులు ఇంటింటికి వెళ్లి అవగాహన కల్పిస్తారు. విద్యార్థుల ప్రవేశాలు పెరిగే అవకాశాలు లేకపోలేదు. ఈ నేపథ్యంలో యూడైస్ ప్లస్ ఆధారంగా టీచర్లు సర్దుబాటు చేస్తే వచ్చే ఇబ్బందుల దృష్ట్యా బడిబాట తర్వాత సర్దుబాటుకు విద్యాశాఖ అధికారులు యోచిస్తున్నారు. విద్యార్థుల లెక్క తేలిన తర్వాత ఎక్కడ అవసరమో,మిగులు ఉపాధ్యాయులు ఎంతమంది ఉన్నారో తేలనుంది.

వ్యతిరేకిస్తున్న ఉపాధ్యాయ సంఘాలు

ప్రభుత్వం జారీచేసిన పాఠశాలలోని ఉపాధ్యా యుల సర్దుబాటు ఉత్తర్వులు వెనక్కి తీసుకోవా లని ఉపాధ్యాయ సంఘాలు డిమాండ్ చేస్తున్నా యి. బడిబాట నిర్వహిస్తు విద్యార్థుల సంఖ్యను పెంచాలని సూచిస్తునే మరోవైపు పాఠశాలలో విద్యార్థులసంఖ్య తెలవకుండానే జూన్ 13న సర్దుబాటు చేయాలని ఉత్తర్వులను జారీ చేయ డం సమాంజసం కాదని పేర్కొంటున్నారు. ప్రభుత్వ ఉత్తర్వులు పాఠశాలలను బలోపేతం చేయ కుండా నిర్వీర్యం చేసే విధంగా ఉన్నాయి.

బెంబేలెత్తిస్తున్న కోతులు

- ఇబ్బందులు ఎదుర్కొంటున్న రైల్వే ప్రయాణికులు
- రక్షించాలని ప్రజల వేడుకోలు



భిక్కనూరు రైల్వే స్టేషన్‌లో కోతుల గుంపు

భిక్కనూరు, జూన్ 4 (ఆంధ్రజ్యోతి): అడవులను వదిలి గ్రామాల్లోకి చేరిన వానరాల బెడద రోజురోజుకు తీవ్రమవుతుంది. వానరాలను చూస్తే ప్రస్తుతం ప్రజలు భయపడే పరిస్థితి నెలకొంది. గ్రామాల్లో, రైల్వేస్టేషన్లలో, బస్టాప్‌లలో, ఆలయాల్లో తిష్ట వేసి ప్రజలను ఇబ్బందులకు గురిచేస్తు న్నాయి. గ్రామాల్లో ఇళ్లలోకి చొరబడి వంట సామగ్రి, అన్నం, కవర్లలో దాచి ఉంచిన వస్తువులను ఎత్తుకెళ్లడం, టీవీ కెబుల్, ఫోన్ వైర్లను, ఇంటిపై కూన పెంకలను ధ్వంసం చేయడంతో పాటుగా, వర్షం నుంచి కాపాడు కోవడానికి ఇంటిపై కప్పిన టార్పాలిన్లను చించివేస్తున్నాయి. కిరాణ దుకాణాల్లో, హోటళ్లలో అయితే తిను బండారాలు, ఇతర సామగ్రిని ఎత్తుకెళ్తూ దుకాణాల యజమానులకు కంటిమీద కునుకు లేకుండా చేస్తున్నాయి. రైల్వే స్టేషన్లు, బస్టాప్‌లలో సైతం తిష్టవేసి ప్రయాణికులను హడలెత్తిస్తున్నాయి. రైల్వేస్టేషన్‌లో రైలు ఆగింటే చాలు ప్రయాణికుల వలే రైలు లోపలికి ఎలాంటి భయం లేకుండా వెళ్లి నానా హంగామా చేస్తున్నాయి. ఆలయాల్లో అయితే రాత్రంతా అక్కడ ఉంటూ మలమూత్ర విసర్జన చేస్తూ అధ్వానంగా మార్చడంతో పాటుగా భక్తుల చేతిలో ఏమైనా కనిపిస్తే చాలు ఎతుకెళ్తున్నాయి. వాటిని ఏమైనా అంటే చాలు ఏ వైపు నుంచి అవి వచ్చి దాడి చేస్తాయో తెలియక ప్రజలు బిక్కుబిక్కుమంటున్నారు. వానరాల భారి నుంచి తప్పించుకోవడానికి ప్రజలు ఇళ్లకు జాలీ డోర్లు, కిరాణ దుకాణాలకు, హోటళ్లకు ఇనుప జాలీ పెన్సింగ్‌ను అమర్చుకుంటున్న పరిస్థితి నెలకొంది. ప్రతీ గ్రామంలో వానరాల సంఖ్య రోజురోజుకు విపరీతంగా పెరిగిపోతుంది. వానరాల సమస్యలను పరిష్కరించాలని మండలంలోని ఆయాగ్రామాల ప్రజలు అధికారుల చుట్టూ తిరుగుతున్న పరిస్థితి ఉంది.

ఆలయాల్లో నానా హంగామా

జిల్లాలోని చాలా ఆలయాల్లో కోతులు తిష్ట వేసి నానా హంగామా సృష్టిస్తున్నాయి. ఆలయానికి వచ్చే భక్తులకు కోతులు చుక్కలు చూపిస్తున్నాయి. భక్తుల చేతుల్లో ఉన్న కొబ్బరి కాయలను, ప్రసాదాలను మీద దాడిచేసి ఎత్తుకెళ్తున్నాయి. రాత్రి సమయంలో ఆలయాల్లోని రేకులపై, చెట్టుపై ఉంటూ మల, మూత్ర విసర్జన చేస్తుండటంతో దుర్వాసన వెద జల్లుతుంది. వాటిని ప్రతీ రోజు శుభ్రం చేయలేక ఆలయాల్లోని సిబ్బంది తీవ్ర ఇబ్బందులు ఎదర్కొనడంతో పాటుగా రోగాల పాలవుతున్నారు. వాటిని భయపెట్టేందుకు ఎన్ని విధాలుగా ప్రయత్నించిన కోతులు మాత్రం జంకుతలేవని, ఈ కోతుల ఆలయాలకు వచ్చే భక్తులు, సిబ్బంది భయాందోళనకు గురవుతున్నారు.

కోతుల సమస్యను రక్షించాలని వేడుకోలు

గ్రామాల్లో కోతుల బారి నుండి రక్షించాలని ఆయా గ్రామాల ప్రజలు వేడుకుంటున్నారు. అధికారులు, ప్రజా ప్రతినిధుల చుట్టూ తిరుగుతున్న కోతుల సమస్య తీరడం లేదని ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. దీం తో రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో కోతుల సమస్యను పరిష్కరించే వారికి తమ మద్దతు ఉంటుందని ప్రజలు ప్రకటిస్తుండగా ఆశా వహులు సైతం తనను గెలిపిస్తే వంద శాతం కొతుల బెడద లేకుండా చేస్తానని హామీ ఇస్తున్న పరిస్థితి ఉంది. దీంతో రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో చాలా గ్రామాల కోతుల సమస్య ప్రధాన అంశంగా మారనుంది. ప్రస్తుతం చాలా గ్రామాల్లో కోతుల చుట్టే రాజకీయం నడుస్తున్న పరిస్థితి ఉంది.

రైల్వేస్టేషన్లు, పాఠశాలల్లో తిష్ట

రైల్వేస్టేషన్లు, బస్టాప్‌లు, పాఠశాలల్లో తిష్ట వేస్తున్న కోతులు గుంపులు, గుంపులుగా ఉంటు ప్రయాణికులను భయాందోళనకు గురి చేస్తున్నాయి. రైల్వేస్టేషన్‌లలో ప్రయాణికుల వలే రైలు లోకి వెళ్లి ప్రయాణీకుల బ్యాగు ల ను, చిరుతిళ్లను ఎత్తుకెళ్తున్నాయి. రైలులో సమోసాలు, ఇతర వాటిని విక్ర యించే వారైతే రైల్వేస్టేషన్ వచ్చిందంటే చాలు వారి వ్యాపారాన్ని ఆపి కోతులు దాడి చేయకుండా జాగ్రత్తలు తీసుకుంటున్న పరిస్థితి ఉంది. పాఠశాలలకు సెలవులు ఉండటంతో పాఠశాలల్లోకి చేరి నానా హంగామా సృష్టిస్తున్నాయి. పాఠశాలల పరిసరాలను అధ్వానంగా మార్చేస్తున్నాయి.

గాయపరుస్తున్న కోతులు

చాలా గ్రామాల్లో ప్రజలను కోతులు గాయపరుస్తున్నాయి. ఇటీవలి కాలంలో చాలామంది కోతుల బారిన పడి ఆసుపత్రుల పాలైన సంఘటనలు చాలానే ఉన్నాయి. కోతులను ఏమైనా అంటే చాలు గుంపులు గుంపులుగా వచ్చి దాడి చేయ్యడంతో పాటుగా చేతులో ఏమైనా ఉంటే ఎత్తుకెళ్త న్నాయి. కోతుల దాడిలో గాయపడిన వారు ప్రభుత్వ ప్రైవేటు ఆసుపత్రు లకు వెళ్లి చికిత్స తీసుకుంటున్నారు.

కోతులు కరిస్తే వెంటనే ఏఆర్‌వీ తీసుకోవాలి

- యేమిమా, మండల వైద్యాధికారిణి భిక్కనూరు

రేబిస్ వ్యాధి ఒక్కసారి సోకితే దానికి చికిత్స లేదు. అందుకే కోతులతో పాటుగా కుక్కల దాడిలో గాయపడిన వారు వెంటనే ఏఆర్‌వీ ఇంజెక్షన్‌ను తప్పకుండా తీసుకోవాలి. ముందుగా కోతి కానీ, కుక్క కానీ, ఎలుక కానీ కరిచిన ప్రదేశాన్ని శుభ్రంగా కడగాలి. అనంతరం గాయం తీవ్రతను బట్టి ఏఆర్‌వీ ఇంజెక్షన్‌ను ఇవ్వడం జరుగుతుంది. గాయం తీవ్రత ఎక్కువగా ఉంటే కామారెడ్డికి ఏరియా ఆసుపత్రికి రిఫర్ చేయడం జరుగుతుంది.

నిద్రావస్థలో నిఘా నేత్రాలు

- ఇందల్వాయి మండలంలో పనిచేయని సీసీ కెమెరాలు
- ఆగని దొంగతనాలు


ఇందల్వాయిలో ఏర్పాటు చేసిన సీసీ కెమెరాలు

ఇందల్వాయి, జూన్ 4 (ఆంధ్రజ్యోతి): ఇందల్వాయి మండల కేంద్రంతో పాటు పలు గ్రామాల్లో కొన్ని చోట్ల సీసీ కెమెరాలు లేకపోవడం మరికొన్ని చోట్ల అలంకారప్రాయంగా సీసీ కెమెరాలు మారాయి. దీంతో దొంగతనాలకు అడ్డూ అదుపూ లేకుండాపోయింది. మండల కేంద్రంలో జనాభా రద్దీగా ఉండే ప్రాంతంలో వ్యాపార సము దాయాల ముందు సీసీ కెమెరాలను ఏర్పాటు చేసుకోవాలి. కొన్ని చోట్ల సీసీ కెమెరాలను ఏర్పాటు చేసిన వాటి నిర్వహణ సరిగ్గా లేకపోవడంతో అలంకార ప్రాయంగా మారుతున్నాయి. ఏదైనా నేరం, దొంగతనం జరిగితే తప్ప సీసీ కెమెరాలను పరిశీలించే వరకు అవి పనిచేయడం లేదని తెలియడం లేదు. పోలీసుల నిఘా సరిగ్గా లేకపోవడంతో సీసీ కెమెరాల ఏర్పాటుకు ప్రజలు అంతగా ఆసక్తి చూపడం లేదు.

పనిచేయని సీసీ కెమెరాలు..

మండలంలోని నల్లవెల్లి, ఎల్లారెడ్డిపల్లి, లోలం, మల్లాపూర్, గన్నారం, చంద్రయాన్‌పల్లి, ఇందల్వాయి, తిర్మన్‌పల్లి, అన్సాన్‌పల్లి, తదితర గ్రామాల్లో సీసీ కెమెరాలు పని చేయడం లేదు. గతంలో గ్రామాభివృద్ధి కమిటీ ఆధ్వర్యంలో లక్షలు వెచ్చించినా గ్రామంలోని ప్రధాన వీధులగుండా సీసీ కెమెరాలను ఏర్పాటు చేసిన కోతుల బెడద నిర్వాహణ లోపంతో అటకెక్కాయి.

సీసీ కెమెరాలు లేని గ్రామాలు..

మండలంలోని సిర్నాపల్లి, గౌరాం, డొంకల్, వెంగల్‌పాడ్, తదితర గ్రామాల్లో అసలు సీసీ కెమెరాలే లేవు. ప్రతీసారి దొంగతనాలు జరుగుతున్నా సీసీ కెమెరాలను ఏర్పాటు చేసుకోవాలన్న ఆలోచన మాత్రం ప్రజల్లో రావడం లేదు.

ఒక్కో సీసీ కెమెరా వంద మందితో సమానం..

ఒక్కో సీసీ కెమెరా వంద మందితో సమానం అని ప్రతీ గ్రామంలో సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలని పదే పదే పోలీసులు చెబుతున్నా అదేమి గ్రామస్తులు పట్టించుకోవడం లేదు. ప్రతీగ్రామంలో సీసీ కెమెరాలు పెట్టించాలి అని చెబుతున్న పోలీసులు ఆచరణలోకి మాత్రం తేవడం లేదు. ఇదే అదనుగా భావిస్తున్న దొంగలు దొంగతనాలు చేస్తూ వస్తున్నారు.

రికవరీ కాని సొత్తు దొరకని దొంగలు

మండలంలో పలు గ్రామాల్లో దొంగలు దోచుకెళ్లిన సొత్తు నేటికి రికవరీ కాలేదు. నల్లవెల్లి గ్రామానికి చెందిన మెండె అశోక్, నోముల శ్రీనివాస్‌రెడ్డి ఇంట్లో దొంగలు పడి బంగారు ఆభరణాలు, నగదు ఎత్తుకెళ్లి ఏళ్ల గడుస్తున్నా ఇంతవరకు రికవరీ కాలేదు. మండల కేంద్రంలో ఏటీఎంను ధ్వంసం చేసి డబ్బులు దోచుకెళ్లిన నేటికి కొలిక్కి రాలేదు. దీంతో ఏటీఎంను సైతం నేటికి తెరవలేదు. మండల కేంద్రంలో కిరాణా దుకాణాల్లో చోరీకి పాల్పడిన దొంగలను ఇప్పటికీ పోలీసులు పట్టుకోలేదు. మండల కేంద్రంలో ప్రధాన రహదారులు సీసీ కెమెరాలు పనిచేయకపోవడంతో దొంగతనాలకు అడ్డూ అదుపూ లేకుండా పోయిందని మండల ప్రజలు అంటున్నారు. జాతీయ రహదారి 44 పక్కన ఉన్న ఇందల్వాయి మండల కేంద్రంలో ప్రధాన రహదారి గుండా కచ్చితంగా సీసీ కెమెరాల ఏర్పాటుకు పోలీసులు చొరవ చూపాలని మండల ప్రజలు కోరుతున్నారు.

అన్నిగ్రామాల్లో అవగాహన కల్పిస్తున్నాం

ఎస్సై సందీప్, ఇందల్వాయి

మండలంలోని అన్ని గ్రామాల్లోని ప్రజలకు సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలని అవగాహన కల్పిస్తున్నాం. సోలార్ విద్యుత్‌తో సీసీ కెమెరాలు ఏర్పాటు చేస్తే కోతుల బెడద నుండి తప్పించుకోవచ్చని నల్లవెల్లి, ఇందల్వాయి గ్రామాల కమిటీలు ఏర్పాటుకు ముందుకు వచ్చాయి. అన్ని గ్రామాల్లో సీసీ కెమెరాలను ఏర్పాటు చేస్తే దొంగతనాలు అరికట్టవచ్చు. ప్రజలు స్వచ్ఛందంగా ముందుకు రావాలి.

సీసీ కెమెరాల ఏర్పాటుకు నిధులు మంజూరు చేయాలి

మెండె అశోక్, ఇందల్వాయి



గ్రామీణ ప్రాంతాల్లో గతంలో సీసీ కెమెరాలు ఏర్పాటు చేసిన నిర్వాహణలోపంతో పనిచేయడం లేదు. దీంతో దొంగతనాలు ఎక్కువగా జరుగుతున్నాయి. ప్రభుత్వం స్పందించి ప్రతీ గ్రామా నికి సీసీ కెమెరాల కోసం నిధులు మంజూరు చేస్తే బాగుంటుంది.

పోలీసులు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలి

షేక్ నూరోద్దీన్, తిర్మన్‌పల్లి



సీసీ కెమెరాల ఏర్పాటుకు పోలీసులు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని ఏదో ఒకటి చెప్పి సీసీ కెమెరాలు పెట్టుకోండని చెబితే ప్రజలు స్పందించడం లేదు. ప్రతీ గ్రామంలో సీసీ కెమెరాల ఏర్పాటుకు పోలీసులు ప్రత్యేక శ్రద్ధ తీసుకొని కెమెరాల ఏర్పాటుకు కృషి చేయాలి. అప్పుడే దొంగతనాలను అరికట్టవచ్చు.

ప్రైవేట్ పాఠశాలల ఫీజుల మోత

- ఖరీదుగా మారిన పాఠశాల విద్య
- పుస్తకాలు, అడ్మిషన్ల దందా
- అమలుకు నోచుకోని జీవో నెంబర్ 91
- నియంత్రించలేని విద్యాశాఖ
- ఆందోళనలో పేద, మధ్య తరగతి కుటుంబాలు

మాక్లూర్, జూన్ 4 (ఆంధ్రజ్యోతి): జూన్ నెల 12 నుంచి పాఠశాలలు పునఃప్రారంభం అవుతున్న నేపథ్యంలో విద్యార్థుల తల్లి దండ్రులకు ప్రైవేట్ పాఠశాలల ఫీజుల మోత కార్యక్రమం మొదలయింది. ఇదే మాసంలో ఖరీఫ్ సీజన్ ప్రారంభం కావడంతో విత్తనాలు, ఎరువులు సమకూర్చుకునడంతో పాటు విద్యార్థుల ఫీజులు తడిసి మోపెడు కావడంతో పేద మధ్య తరగతి కుటుంబాలు విలవిలలాడిపోతున్నారు. మండలంలో మూడు ప్రైవేట్ యూపీఎస్ పాఠశాలలు, రెండు ఉన్నత పాఠశాలలతో పాటు ఒక సీబీఎస్‌సీ పాఠశాల ఉంది. బాలురు 2075, బాలికలు 1504 మొత్తం 3579 మంది విద్యార్థులున్నారు. అలాగే మండలంలో 35 ప్రభుత్వ, ప్రైమరి పాఠశాలలు 11 ప్రభుత్వ ఉన్నత పాఠశాలలు, 3 యూపీ ఎస్‌లు ఉన్నాయి. బాలురు 1360 కాగా, బాలికలు 2306 కలిపి మొత్తం 3660 విద్యార్థులున్నారు. కేజీబీవీలో 347 విద్యార్థినిలు, మహాత్మగాంధీ జ్యోతిబా పూలే పాఠశాలలో 558 మంది విద్యార్థినులు విద్యను అభ్యసిస్తున్నారు.

ఇష్టారాజ్యంగా ప్రైవేట్ పాఠశాలల ఫీజులు..

ప్రైవేట్ పాఠశాలలో డొనేషన్‌లు, అడ్మిషన్‌ల పేరిట వేళల్లో ఫీజులు వసూలు చేస్తున్నా అడిగే నాదుడే కరువయ్యారు. యూని ఫామ్‌లు, నోట్‌బుక్కులు, బూట్లు, బెల్టులు, టైల పేరుతో ప్రైవేట్ పాఠశాలల యజమానులు దోపిడి చేస్తున్నాయి. ప్రైవేట్ పాఠశాలలో 25 శాతం సీట్లు ఉచితంగా ఇవ్వాలని నిబంధన ఉన్న అది అమలుకు మాత్రం నోచుకోవడం లేదు. ఫీజులు ఇష్టారీతిన వసూలు చేస్తున్న విద్యాశాఖ మాత్రం పట్టించుకోకపోవడంతో వారు మరింత రెచ్చిపోయి వసూళ్లకు పాలుపడుతున్నారు. ఇక సీబీఎస్‌సీ పాఠశాల విద్యార్థులు ఫీజులు మాత్రం చెప్పనక్కర్లేదు. అంతే కాకుండా పాఠశాలలో జరిగే సాంస్కృతిక, క్రీడలు, పర్యాటక అభివృద్ధి పేరిట వసూళ్లకు పాల్పడుతున్నారు.

జీవో నంబర్ 91 తూట్లు ..

ప్రైవేట్ పాఠశాలల ఫీజుల నియంత్రణ కోసం 2014 జీవో నంబర్ 91ని ప్రభుత్వం తీసుకువచ్చింది. ఇట్టి జీవో ప్రకారం గ్రామీణ ప్రాంతాల్లోని విద్యార్థులకు 10వేలు, పట్టణ ప్రాంతాల్లోని విద్యార్థులకు 12వేలు మాత్రమే ప్రైవేట్ యాజమాన్యాలు వసూలు చేయాలి. కాని ఆ జీవో మాత్రం ఇంత వరకు అమలుకు నోచుకోవడం లేదు.

ప్రభుత్వ పాఠశాలల్లో అన్ని సౌకర్యాలు కల్పిస్తున్నా విద్యార్థుల సంఖ్య మాత్రం పెరగడం లేదు..

ప్రభుత్వ పాఠశాలల్లో ప్రభుత్వం విద్యార్థుల కోసం అన్ని సౌక ర్యాలు కల్పిస్తున్నా విద్యార్థుల సంఖ్యమాత్రం పెరగడం లేదు. ప్రభుత్వం విద్యార్థుల కోసం ఉచితంగా యూనిఫామ్‌లు, పుస్తకాలు మ ధ్యాహ్న భోజనం అంతేకాకుండా నాణ్యమైన విద్యను అందిస్తు న్నారు. దీంతో మండలంలో 98 శాతం ఉత్తీర్ణత సాధించి న విద్యా ర్థుల తల్లిదండ్రులు మాత్రం ప్రభుత్వం పాఠశాలల్లో చేర్పించేం దుకు వెనకాడుతున్నారు. విద్యాశాఖ అధికారులు అవగాహన కల్పించడంలో విఫలం అవుతున్నారు. దీనికి తోడు ఉపాధ్యా యుల పిల్లలను ప్రైవేట్ పాఠశాలలో చేర్పిస్తు ఇతర పిల్లల్ని ప్రభుత్వ పాఠశాలల్లో చేర్పించాలని కోరడంతో వారిపై నమ్మ కం సన్నగిల్లి ప్రభుత్వ పాఠశాలలో చేర్పించేందుకు వెనకాడు తున్నారు.

ప్రైవేట్ పాఠశాలలకు దీటుగా ..

-మండల విద్యాశాఖ అధికారి సత్యనారాయణ



ప్రైవేట్ పాఠశాలలకు దీటుగా ప్రభుత్వ పాఠశాలల్లో విద్యా బోధన అందిస్తున్నాం. నాణ్యమైన విద్యతో పాటు నైపుణ్యం గల ఉపాధ్యాయులు అందుబాటులో ఉన్నారు. ప్రభుత్వం కూడా పాఠశాలకు అన్ని రకాల సౌకర్యాలు కల్పిస్తున్నారు. మండలంలో ఉత్తీర్ణత శాతం మెరుగుపడింది. వందశాతం ఉత్తీర్ణత సాధించేందుకు కృషి చేస్తాం. తల్లి దండ్రులు తమ పిల్లలను ప్రభుత్వ పాఠశాలల్లో చేర్పించాలి.

'ఆంధ్రజ్యోతి' పరిశీలన


కర్రపై వేలాడుతున్న కరెంటు తీగలు


విద్యుత్ స్తంభం


న్యాల్‌కల్ గ్రామంలోని ఓ కాలనీ

విద్యుత్ స్తంభాలు లేక న్యాల్‌కల్ వాసుల అవస్థలు

- న్యాల్‌కల్‌లో కిందికి వేలాడుతున్న కరెంటు వైర్లు
- పట్టించుకోని అధికారులు

మోపాల్, జూన్ 4 (ఆంధ్రజ్యోతి): ఎన్నో ఏళ్ల క్రితం ఇళ్లు నిర్మించుకున్నాము. విద్యుత్ స్తంభాలు లేక ఎన్నో ఇబ్బందులు ఎదుర్కొంటున్నా పట్టించుకునే వారే కరువయ్యారని న్యాల్‌కల్ గ్రామస్తులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. మండలంలోని న్యాల్‌కల్ గ్రామ పంచాయతీ ఎదురుగా ఉన్న కాలనీలో రోడ్లు, ఇళ్లు ఉన్నా స్తంభాలు లేకపోవడంతో దూర ప్రాంతం నుంచి కరెంటును తీసుకోవాల్సిన పరిస్థితి ఏర్పడిందని కాలనీ వాసులు పేర్కొంటున్నారు. తాము ఎదుర్కొంటున్న కరెంటు సమస్యను సంబంధిత అధికారులకు, స్థానిక ప్రజాప్రతినిధులకు ఎన్నో సార్లు విన్న వించినా ప్రయోజనం లేదని వారు వాపోతున్నారు. ఈ రోడ్డు గుండా అనేక మంది కల్లు దుకాణానికి వస్తూ పోతుంటారు. ఇదిలా ఉండగా ఇటీవల కాలం లోనే ఈ కల్లుబట్టి పక్కనే ప్రభుత్వ ఆరోగ్య ఉపకేంద్రాన్ని ఏర్పాటు చేశారు. నిత్యం ప్రజలు ఈ దారి గుండా అనేక మంది వస్తూ పోతుంటారు. సంబంధిత అధికారులు మాత్రం వీధి దీపాలను ఏర్పాటు చేయలేకపోతున్నారు. దూర ప్రాంతం నుంచి ఇంటి కోసం కరెంటును తీసుకుంటున్నా మన్నారు. అక్కడక్కడ కర్రలపై కరెంటు తీగలను వేలాడదీస్తూ తీసుకొస్తున్నామన్నారు. గాలి దుమారం వస్తే మాత్రం వేలాడుతున్న కరెంటు వైర్లు కిందపడ్డ సందర్భాలు ఎన్నో ఉన్నాయన్నారు. అధికారులు చూసి చూడనట్లుగా వ్యవహరిస్తున్నారు తప్ప ఈ రోడ్డు గుండా మాత్రం కరెంటు స్తంభాలు కానీ కరెంటు వైర్లను ఏర్పాటు చేయలేకపోతున్నారని కాలనీవాసులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా అధికారులు కాలనీవాసులు ఎదుర్కొంటున్న విద్యుత్ సమస్యను పరిష్కరించాలని కోరుతున్నారు.

● కరెంటు సమస్యను పరిష్కరించాలి..

భగవంత్‌రావు, న్యాల్‌కల్‌వాసి



ఇక్కడ ఇళ్లు నిర్మాణం చేసి ఎన్నో సంవత్సరాలు అవుతుంది. కరెంటు సమస్య మాత్రం మారడం లేదు. ఇంటి కరెంటు కోసం దూర ప్రాంతం నుంచి కరెంటును తీసుకున్నాం. గాలి దుమారం వస్తే అక్కడక్కడ కర్రలపై ఉన్న విద్యుత్ వైర్లు ఎక్కడ కింద పడిపోతాయోనని భయంగా ఉంది. కరెంటు వైర్లు కర్రలపై వేలాడదీశాం. తాము ఎదుర్కొంటున్న కరెంటు సమస్యను తక్షణమే పరిష్కరించాలి.

● వీధి దీపాలను ఏర్పాటు చేయండి..

పద్మ, న్యాల్‌కల్‌వాసి



కాలనీలో వీధి దీపాలు లేకపోవడంతో భయంగా ఉంది. రాత్రి అయితే ఈ దారి గుండా మహిళలు వెళ్లాలంటేనే భయంగా ఉంది. ఎన్నో సార్లు ప్రజాప్రతినిధులకు, అధికారులకు విన్న వించుకున్నప్పటికీ స్పందించేవారు కరువయ్యారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి ఈ రోడ్డు గుండా కరెంటు వైర్లను ఏర్పాటు చేయాలి.

గోవుల అక్రమ రవాణాను అరికట్టాలి

రెంజల్, జూన్ 4 (ఆంధ్రజ్యోతి): బక్రీద్ పండుగ సందర్భంగా గోవులను అక్రమ రవాణా చేస్తే చట్టపరమైన చర్యలు తీసుకోవాలని బీజేపీ మండల అధ్యక్షులు క్యాతం యోగేష్ ఆధ్వర్యంలో రెంజల్ ఎస్సైకి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బక్రీద్ సందర్భంగా గోవులను వధించడం జరుగుతుందని, గోవధ నిషేధ చట్టం ప్రకారం చర్యలు తీసుకోవాలన్నారు. మహారాష్ట్రకు దగ్గరలో ఉన్న సాటాపూర్ సంతతో పాటు అంతర్రాష్ట్ర చెక్‌పోస్టు వద్ద గోవుల అక్రమ రవాణాను అరికట్టేందుకు చర్యలు చేపట్టాలని అన్నారు. నివాస ప్రాంతాల్లో గోవధ చేయడం జరుగుతుందని వీటిని అరికట్టాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉందన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ మండల అధ్యక్షులు మేక సంతోష్, గోపి కృష్ణ, యోగేష్, గాండ్ల ప్రసాద్, రాకేష్ రెడ్డి, అంజయ్య తదితరులు పాల్గొన్నారు.



మీనాక్షి నటరాజన్‌తో భేటీ అయిన పార్టీ నాయకులు

మీనాక్షి నటరాజన్‌తో కాంగ్రెస్ జిల్లా ఇన్‌చార్జిల భేటీ

నిజామాబాద్ అర్బన్, జూన్ 4 (ఆంధ్రజ్యోతి): కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర వ్యవహారాల ఇన్‌చార్జి మీనాక్షి నటరాజన్‌తో బుధవారం హైదరాబాద్‌లోని గాంధీభవన్‌లో పలు జిల్లాలకు చెందిన కాంగ్రెస్ ఇన్‌చార్జిలు భేటీ అయ్యారు. ఆదిలాబాద్ కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జి తాహెర్‌బిన్ హందాన్, నిర్మల్ కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జి శేఖర్‌గౌడ్, మంచిర్యాల కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జి రాంభూపాల్ తదితరులు ఆమెతో భేటీ అయ్యారు. ఈ సందర్భంగా ఆయా జిల్లాల్లో పార్టీ పరిస్థితి, రాబోయే సంస్థాగత ఎన్నికలకు పార్టీని ఏ విధంగా బలోపేతం చేయాలనే అంశాలను రాష్ట్ర వ్యవహారాల ఇన్‌చార్జి మీనాక్షి నటరాజన్‌తో చర్చించినట్లు సమాచారం.

డ్రైనేజీలను ఎప్పటికప్పుడు శుభ్రం చేయాలి



పారిశుధ్య పనులను పరిశీలిస్తున్న మున్సిపల్ కమిషనర్

సుభాష్‌నగర్, జూన్ 4 (ఆంధ్రజ్యోతి): నగరపాలక సంస్థ పరిధిలో డ్రైనేజీలను ఎప్పటికప్పుడు శుభ్రం చేయాలని అధికారులు అలసత్వం ప్రదర్శించరాదని నగరపాలక సంస్థ కమిషనర్ దిలీప్ కుమార్ అన్నారు. బుధవారం డివిజన్ 5లోని బోర్గాం (పి)లో 100రోజుల కార్యాచరణ ప్రణాళికలో భాగంగా ర్యాలీ నిర్వహించారు. అనంతరం పరిసరాలను పరిశీలించారు. డ్రైనేజీలను, రోడ్లను శుభ్రం చేయించారు. దోమల నివారణకై డ్రైనేజీలలో లార్వా నిరోధక స్ప్రేలను చల్లారు. ఈ సందర్భంగా కమిషనర్ దిలీప్ కుమార్ అధికారులకు పలు సూచనలు చేశారు. రాత్రి సమయాల్లో ఫాగింగ్ ఆపరేషన్‌లు చేయాలన్నారు. రోడ్డు పక్కన ఉన్న పొదలను తొలగించాలని ఆదేశించారు. ప్రజా మరుగుదొడ్లను సైతం శుభ్రంగా ఉంచాలన్నారు. ఈ కార్యక్రమంలో సూపర్‌వైజర్లు, సానిటరి ఇన్‌స్పెక్టర్లు, జవాన్, పారిశుద్ధ కార్మికులు పాల్గొన్నారు.

సీఎంఆర్‌ఎఫ్ చెక్కుల పంపిణీ



చెక్కులు పంపిణీ చేస్తున్న కాంగ్రెస్ నాయకులు

సిరికొండ, జూన్ 4 (ఆంధ్రజ్యోతి): మండలంలోని తూంపల్లి, పెద్దవాల్గోట్, పోత్నూర్ గ్రామాల్లో ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కులను బాధిత కుటుంబాలకు బుధవారం కాంగ్రెస్ పార్టీ నాయకులు పంపిణీ చేశారు. తూంపల్లి గ్రామంలో 2లక్షల 28వేల 500 రూపాయల విలువ గల చెక్కులను 7 గురికి అందజేశారు. చెక్కులు అందుకున్న వారిలో బాల్‌రాజ్, షేక్ ఖాజామియా, జింకరవి, బూసరాజు, నడిగ లక్ష్మి, గడీల వర్షిణి, అగ్గు లింబవ్వలకు కాంగ్రెస్ పార్టీ నాయకులు పెద్ద లక్ష్మణ్, రాజేశ్వర్‌గౌడ్, లక్ష్మణ్‌గౌడ్, వినోద్, శ్రీకాంత్ అందజేశారు. నిజామాబాద్ రూరల్ ఎమ్మెల్యే డాక్టర్ భూపతిరెడ్డి ఆదేశాల మేరకు ఈ చెక్కులను బాధిత కుటుంబాలకు అందజేశారు. పెద్దవాల్గోట్‌లో 12 మందికి, పోత్నూర్‌లో 3 బాధితులకు స్థానిక కాంగ్రెస్ నాయకులు నర్సారెడ్డి, గాండ్ల నర్సయ్య, బాధిత కుటుంబాలకు చెక్కులు అందజేశారు.

అక్రమంగా తరలిస్తున్న సిగరెట్ల పట్టివేత

నిజామాబాద్ అర్బన్, జూన్ 4 (ఆంధ్రజ్యోతి): నగరంలోని 3వ టౌన్ పోలీస్ స్టేషన్ పరిధిలో అక్రమంగా తరలిస్తున్న సిగరెట్లను మంగళ వారం రాత్రి పట్టుకున్నారు. మహారాష్ట్ర నుంచి తక్కువ ధరకు సిగరెట్లను అక్రమంగా తీసుకువచ్చి నగరంలో విక్రయించేందుకు వ్యాపారులు డీసీఎంలో తీసుకువస్తున్న సుమారు 20లక్షల విలువైన సిగరేట్లను పోలీసులు పట్టుకున్నారు. మంగళవారం రాత్రి నగరంలో వాహనాల తనిఖీలలో భాగంగా డీసీఎంలో మహారాష్ట్ర నుంచి జీఎస్‌టీ చెల్లించకుండా తక్కువ ధరకు అక్రమంగా తీసుకువస్తున్న సిగరేట్లను పట్టుకొని కమర్షియల్ టాక్స్ అధికారులకు పోలీసులు అప్పగించారు. ఈ అక్రమ సిగరేట్ల రవాణా వెనుక నగరానికి చెందిన ఇద్దరు మార్వాడి వ్యాపారులు ఉన్నట్లు తెలుస్తుంది. అక్కడి నుంచి జీఎస్‌టీ లేకుండా తక్కువ ధరకు వస్తున్న సిగరేట్లను ఇక్కడ ఎక్కువ ధరలకు అమ్మి సొమ్ము చేసుకుంటున్నట్లు తెలుస్తుంది. ఈ మేరకు కమర్షియల్ టాక్స్ అధికారులు ఎలాంటి చర్యలు తీసుకుంటారో తెలియాల్సి ఉంది. ఈ మేరకు 3వ టౌన్ ఎస్సై హరిబాబు కమర్షియల్ టాక్స్ అధికారులకు వాహనాన్ని అప్పగించారు.

డ్రంకెన్‌డ్రైవ్‌లో ఒకరికి రెండు రోజుల జైలు

నిజామాబాద్ అర్బన్, జూన్ 4 (ఆంధ్రజ్యోతి): మద్యం తాగి వాహనం నడుపుతూ పట్టుబడ్డ ఒకరికి రెండు రోజుల జైలు శిక్ష విధిస్తూ స్పెషల్ సెకండ్ క్లాస్ జడ్జి తీర్పు ఇచ్చారు. మంగళవారం రాత్రి నగరంలోని గాంధీచౌక్ వద్ద వాహనాలు తనిఖీ చేస్తుండగా నగరంలోని గాజుల్‌పేట్‌కు చెందిన శంకర్ అధికంగా మద్యం సేవించి వాహనం నడుపుతూ పట్టుబడినట్లు ఒకటవ టౌన్ ఎస్‌హెచ్‌వో రఘుపతి తెలిపారు. అతనిని కోర్టులో హాజరుపర్చగా రెండు రోజుల జైలు శిక్ష విధించగా అతన్ని జైలుకు పంపినట్లు తెలిపారు. ఎవరైనా మద్యం తాగి వాహనాలు నడిపితే వారిపై చట్టపరమైన చర్యలు తప్పవని ఆయన తెలిపారు.

వాహనాలు నడిపిన మైనర్లకు వినూత్న శిక్ష

నిజామాబాద్ అర్బన్, జూన్ 4 (ఆంధ్రజ్యోతి): ద్విచక్ర వాహనాలు నడిపే వయస్సు లేకున్నా రోడ్డుపైకి రయ్యు మంటూ వాహనాలు తీసుకొని వస్తున్న మైనర్లకు పోలీస్ శాఖ వినూత్న శిక్షలు విధిస్తుంది. వాహనాలు నడుపుతున్న మైనర్లను పట్టుకొని పోలీసులు నగర కూడళ్లలో వినూత్న ప్రచారం చేయిస్తున్నారు. వారిచేతనే ట్రాఫిక్ నిబంధనలను వివరిస్తూ ప్లకార్డులతో ప్రచారం నిర్వహిస్తున్నారు. నగరంలో మైనర్లు వాహనాలు నడుపుతూ పట్టుబడడం తరచుగా జరుగుతుంది. ఇటీవల కూడా మైనర్లు వాహనాలు నడుపుతూ పట్టుబడగా సీపీ వారిని నగర కూడళ్లలో ట్రాఫిక్ నిబంధనలపై ప్రచారం నిర్వహించారు. గత వారం రోజులుగా 36 మంది మైనర్లు వాహనాలు నడుపుతూ దొరికారు. ఈ మేరకు బుధవారం సైతం మైనర్లు వాహనాలు నడుపుతూ పట్టుబడగా వారిచేత ట్రాఫిక్ నిబంధనలపై నగరంలోని కూడళ్లలో పోలీసులు ప్రచారం నిర్వహించారు. ఇప్పటికైనా తల్లిదండ్రులలో, మైనర్ పిల్లల్లో మార్పులు వస్తాయని పోలీసులు ఆశిస్తున్నారు.

ప్రొసీడింగ్ పత్రాల అందజేత

డిచ్‌పల్లి, మే 4 (ఆంధ్రజ్యోతి): మండలంలోని నడిపల్లి గ్రామంలో ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులకు ప్రొసీడింగ్ పత్రాలను కాంగ్రెస్ సీనియర్ నాయకుడు శాంసన్ బుధవారం అందజేశారు. కాంగ్రెస్ ప్రభుత్వంలోనే అన్ని వర్గాల ప్రజలకు సమన్యాయం జరుగుతుందని పేర్కొన్నారు.

విద్యార్థులు రాణించేందుకు సమ్మర్ క్యాంపులు దోహదం: డీఈవో

డిచ్‌పల్లి, జూన్ 4 (ఆంధ్రజ్యోతి): మానవత సదన్‌లోని విద్యార్థులలో దాగివున్న సృజనాత్మకతను వెలికితీసి వారు అన్ని రంగాల్లో రాణించేలా నిర్వహించిన సమ్మర్ క్యాంప్.. విద్యార్థులకు ఎంతో దోహదపడిందని డీఈవో అశోక్ అన్నారు. బుధవారం డిచ్‌పల్లిలోని మానవత సదన్‌ను డీఈవో సందర్శించి ఏప్రిల్ నుంచి జూన్ వరకు విద్యార్థులు వేసిన ఆర్ట్స్ క్రాఫ్ట్ అలంకరణ వస్తువుల తయారీ గ్లాస్ పెంటింగ్ అభ్యసన సామర్థ్యాలను పెంపొందించేందుకు కార్యక్రమాలు ఎంతో దోహదం చేస్తాయని డీఈవో పేర్కొన్నారు. కలెక్టర్ రాజీవ్ గాంధీ హన్మంతు ఆదేశాల మేరకు సదన్‌లో సమ్మర్ క్యాంప్ ఏర్పాటు చేశామని డీఈవో పేర్కొన్నారు. విద్యార్థులు ఆయా తరగతుల వారీగా అభ్యాసన సామర్థ్యాలు పెంపొందించేలా ఎడ్యుక్లినిక్ ప్రత్యేక కార్యక్రమం రూపొందించాలన్నారు. సదన్ సభ్యుడు సంతోశ్ సమగ్ర శిక్ష నిపుణుల సహకారంతో విద్యార్థులకు తొలుత వారి సామర్థ్యం పరీక్షలు నిర్వహించి అభ్యసన సామర్థ్యాలు నిర్ధారిస్తారన్నారు. ఈ సందర్భంగా విద్యార్థుల కోలటాలు, డప్పు డ్యాన్సులు ఉత్తేజపరిచాయి. డప్పు వాయిద్యంతో విద్యార్థుల పిరమిడ్ నృత్యాలు అలరించాయి. ఈ కార్యక్రమంలో విద్యార్థులకు కంప్యూటర్, యోగా శిక్షణలు ఆరోగ్య విద్యా అంశాలపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో సదన్ అనుసంధాన అధికారి సుధాకర్ రావు, కేర్ టేకార్ రమేశ్, సంధ్యారాణి, స్రవంతి, విజయలక్ష్మి, రాజ్యలక్ష్మి పాషా, మమత పాల్గొన్నారు.



మాట్లాడుతున్న డీఈవో అశోక్

పేదల కోసమే సీఎం సహాయనిధి

ఇందల్వాయి, జూన్ 4 (ఆంధ్రజ్యోతి): పేదల కోసమే సీఎం సహాయనిధి పథకం అని నిరుపేదల కుటుంబాలకు కాంగ్రెస్ ప్రభుత్వం అండగా ఉంటుందని నల్లవెల్లి సొసైటీ చైర్మన్ నోముల శ్రీనివాస్‌రెడ్డి, డీసీసీ డెలిగేట్ తలారి సుధాకర్ అన్నారు. మండలంలోని నల్లవెల్లి, ఎల్లారెడ్డిపల్లి గ్రామాల్లో సీఎంఆర్ చెక్కులను బుధవారం లబ్ధిదారులకు అందజేశారు. నల్లవెల్లిలో 26 మందికి 6లక్షల 86వేలు, ఎల్లారెడ్డిపల్లిలో 12 మందికి 3లక్షల 83వేల 500 రూపాయల చెక్కులను అందజేశారు. రూరల్ ఎమ్మెల్యే భూపతిరెడ్డి సహకారంతో అన్ని గ్రామాలు అభివృద్ధి జరుగుతున్నాయని రానున్న రోజుల్లో మండలంలోని అన్ని గ్రామాలు అభివృద్ధి చెందుతాయన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన 18 నెలల్లోనే సీఎంఆర్‌ఎఫ్, కళ్యాణలక్ష్మి, షాదీముబారక్ చెక్కులను కేవలం నల్లవెల్లి ఒక్క గ్రామంలోనే 15లక్షల వరకు మంజూరు చేయడం పట్ల రూరల్ ఎమ్మెల్యే భూపతిరెడ్డి ఎంతో కృషి ఉందన్నారు. సీఎంఆర్‌ఎఫ్ చెక్కులను మంజూరు చేసిన రూరల్ ఎమ్మెల్యే భూపతిరెడ్డికి ఆయా గ్రామస్తులు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో నల్లవెల్లి సొసైటీ చైర్మన్ నోముల శ్రీనివాస్‌రెడ్డి, డీసీసీ డెలిగేట్ తలారి సుధాకర్, నోముల వెంకట్‌రెడ్డి, ఎంపి గంగన్న, ఒడ్డె రాజు, లారి గంగారెడ్డి, కర్నమోహన్, దామ సుమన్, ఆశీష్, గూండ్ల శ్రీనివాస్, గాండ్ల లక్ష్మణ్, నీరడి గంగాధర్ తదితరులు పాల్గొన్నారు.

గ్రంథాలయం విద్యార్థులకు ఎంతగానో ఉపయోగపడుతుంది

● సీపీఐ జిల్లా కార్యదర్శి సుధాకర్

నిజామాబాద్ కల్చరల్, జూన్ 4 (ఆంధ్రజ్యోతి): చదువుకునే, పోటీ పరీక్షలకు సిద్ధమయ్యే విద్యార్థులకు గ్రంథాలయం ఎంతగానో ఉపయోగపడుతుందని సీపీఐ జిల్లా కార్యదర్శి సుధాకర్ అన్నారు. బుధవారం నగరంలోని 33వ డివిజన్‌లోని అశోక్‌నగర్ శాఖలో మహాసభ నిర్వహించారు. ఈ మహాసభకు నగర కార్యదర్శి ఓమయ్యతో కలిసి ఆయన మాట్లాడుతూ గ్రంథాలయం వల్ల విద్యార్థులకు చదువుకునే అవకాశం కలుగుతుందని అందుకు అనుగుణంగా ప్రభుత్వం గ్రంథాలయాలను పెంచాలని అన్నారు. ప్రజలు, కార్మికులు అనునిత్యం పోరాటాలు చేస్తూ హక్కులను పొందుతున్నారని అన్నారు. మురికి వాడల అభివృద్ధికై పాలకులు ప్రత్యేక దృష్టి కేటాయించి అభివృద్ధి చేయాలని అన్నారు. 33వ డివిజన్‌లోని అశోక్‌నగర్‌లో విద్యార్థులు, యువకులు కోరిక మేరకు ప్రభుత్వం గ్రంథాలయం ఏర్పాటు చేసే విధంగా చూడాలని అన్నారు. నగర కార్యదర్శి ఓమయ్య మాట్లాడుతూ గ్రంథాలయం పోటీ పరీక్షలు సిద్ధమయ్యే వారికి ఎంతగానో ఉపయోగపడుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో సీపీఐ నాయకులు రాజన్న, అలీ ఇమ్రాన్, ఫిరోజ్, మంజుల, రఘురాం, సురేష్, తదితరులు పాల్గొన్నారు.

గ్లోబల్ సమ్మిట్‌కు టీయూ విద్యార్థిని ఎంపిక

డిచ్‌పల్లి, జూన్ 4 (ఆంధ్రజ్యోతి): తెలంగాణ యూనివర్సిటీ ఎంకాం ద్వితీయ సంవత్సరం విద్యార్థిని, ఎన్‌ఎస్‌ఎస్ వలంటీరు గంగోత్రి కర్నాటకలోని మంగళురులో యెనెపోయ వర్సిటీలో జూన్ 5, 6వ తేదీల్లో జరిగే గ్లోబల్ యూత్ సమ్మిట్ 2025కు ఎంపికైందని కో ఆర్డినేటర్ ప్రొ.రవీందర్‌రెడ్డి తెలిపారు. టీయూ వీసీ, రిజిస్ట్రార్, ప్రిన్సిపాల్ ఈ సందర్భంగా గంగోత్రిని అభినందించారు.

దరఖాస్తుల ఆహ్వానం

ధర్పల్లి, జూన్ 4 (ఆంధ్రజ్యోతి): మండల కేంద్రంలోగల మోడల్ పాఠశాలలో గంటల ప్రాతిపదికన బోధించేందుకు అర్హులైన వారి నుంచి దరఖాస్తులను ఆహ్వానిస్తున్నట్లు ప్రిన్సిపాల్ శ్రీనివాస్‌రెడ్డి బుధవారం తెలిపారు. అభ్యర్థులకు రూ.18, 200 వరకు గరిష్ఠ వేతనం చెల్లించబడుతుందని ఆయన చెప్పారు. 9, 10, ఇంటర్ తరగతులకు బోధించేందుకు ఖాళీల వివరాలు ఈ విధంగా ఉన్నాయి. తెలుగు 2. ఇంగ్లీష్ 1, గణితం 2, బోటనీ 1, జువాలజీ 1, భౌతిక శాస్త్రం 1 ఖాళీలు ఉన్నాయని ఆయన వివరించారు. అర్హత పీజీ, బీఈడీ కలిగి ఉండాలని ప్రిన్సిపాల్ చెప్పారు. 6, 7, 8 తరగతులు బోధించేందుకు ఖాళీలు ఈ విధంగా ఉన్నాయి. తెలుగు, హిందీ, గణితం, సామాన్య శాస్త్రంలో ఒక్కొక్క ఉపాధ్యాయుడి భర్తీ చేసేందుకు అర్హతగల డిగ్రీ, బీఈడీ, టెట్ అర్హత కలిగి ఉండాలన్నారు. ఆసక్తిగల అభ్యర్థులు మండల కేంద్రంలోగల మోడల్ పాఠశాలలో సర్టిఫికెట్ జిరాక్స్‌తో ఈనెల 11లోపు సమర్పించాలని వివరించారు. డెమో, ఇంటర్వ్యూ నిర్వహించి అభ్యర్థులను ఎంపిక చేయనున్నట్లు చెప్పారు.



దరఖాస్తులను స్వీకరిస్తున్న ఆర్‌డీవో రాజేంద్రకుమార్

రెండో రోజూ రెవెన్యూ సదస్సులు

సిరికొండ, జూన్ 4 (ఆంధ్రజ్యోతి): భూభారతి (ఆర్‌వోఆర్) భూసమస్యల పరిష్కారం కోసం ఏర్పాటు చేసిన రెవెన్యూ సదస్సులు గ్రామాల్లో కొనసాగుతున్నాయి. రెండో రోజు న్యావనందిలో తహసీల్దార్ రవీందర్‌రావు, కొండాపూర్‌లో నాయబ్ తహసీల్దార్ ప్రవీణ్‌కుమార్‌ల ఆధ్వర్యంలో రెండు టీమ్‌లు రైతుల నుంచి దరఖాస్తులను స్వీకరించారు. రైతులు తీసుకొచ్చిన సమస్యల పరిష్కారం కోసం అన్ని చర్యలు తీసుకుంటామని తహశీల్దార్ రవీందర్‌రావు, నాయబ్ తహసీల్దార్ ప్రవీణ్‌కుమార్‌లు కోరారు. రైతులు భూముల సమస్యలు ఏవి ఉన్నా తమ దృష్టికి తీసుకొస్తే వాటిని పరిష్కరిస్తామని అన్నారు.

భూసమస్యల పరిష్కారానికే సదస్సులు

డిచ్‌పల్లి, జూన్ 4 (ఆంధ్రజ్యోతి): భూ సమస్యల సత్వర పరిష్కారానికే ప్రభుత్వం రెవెన్యూ సదస్సులు నిర్వహిస్తుందని రైతులు సదస్సు లు సద్వినియోగం చేసుకొని సమస్యలు పరిష్కరించుకోవాలని తహసీల్దార్ సతీశ్‌రెడ్డి తెలిపారు. బుధవారం మండంలోని సుద్దపల్లిలో నిర్వహించిన రైతు సదస్సులో ఆయన పాల్గొని మాట్లాడారు. ఈ కార్యక్రమంలో ఆర్‌ఐ సంతోశ్, రెవెన్యూ సిబ్బంది పాల్గొన్నారు. బీబీపూర్ తండాలో జరిగిన రెవెన్యూ సదస్సులో గిరిజనుల సమస్యలను తెలుసుకున్న డీటీ శ్రీకాంత్ పరిష్కారానికి కావాల్సిన సూచనలు వివరించారు.

కోర్టు తీర్పును గౌరవించాలి

● సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి

నిజామాబాద్ కల్చరల్, జూన్ 4 (ఆంధ్రజ్యోతి): భారత రాజ్యాంగం ద్వారా ఏర్పడిన కోర్టు వ్యవస్థపై అందరూ గౌరవించాలని కోర్టు తీర్పును గ్రామస్థులు గౌరవిస్తూ తీరు మార్చుకోవాలని సీపీఐ (ఎం) జిల్లా కార్యదర్శి రమేష్‌బాబు డిమాండ్ చేశారు. జిల్లా కేంద్రంలో బుధవారం ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ జక్రాన్‌పల్లి మండలం కొలిప్యాక గ్రామంలో ఎస్సీ కులానికి చెందిన కుటుంబ సభ్యులపై గ్రామ అభివృద్ధి కమిటీ 2020 సంవత్సరంలో సాంఘిక బహిష్కరణ చేయడాన్ని ఖండిస్తూ జడ్జి గ్రామ అభివృద్ధి కమిటీకి చెందిన 15 మందికి జైలు శిక్ష విధిస్తూ ఇచ్చిన తీర్పును గౌరవించాలని అన్నారు. రాజ్యాంగ విరుద్ధంగా జిల్లాలో కొనసాగుతున్న గ్రామ అభివృద్ధి కమిటీల ఆగడాలను అడి వాటిని పూర్తిగా నిషేధించాలని ఆయన డిమాండ్ చేశారు. కొంతకాలంగా జిల్లాలో ప్రజాస్వామ్య బద్ధంగా ఎన్నికైన పాలకులను కాదని సమాంతర పాలనను కొనసాగిస్తూ అట్టడుగు వర్గాల ప్రజలను తమ చెప్పు చేతల్లో ఉంచుకోవడానికి ప్రయత్నించడం సరైంది కాదన్నారు. జిల్లాలో అనేక గ్రామాల్లో తమ మాట వినని వారి పట్ల గ్రామ బహిష్కరణ, జరిమానాలు వేస్తూ గ్రామాల్లో భూస్వామ్య విధానాలు అనుసరిస్తున్నారని అన్నారు. గ్రామ అభివృద్ధి ఆగడాల మూలంగా బడుగు బలహీన వర్గాల ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారన్నారు. కొలిప్యాక గ్రామంలో జైలు శిక్ష పడిన వారిలో బల హీన వర్గాలు ఉన్నారని వీరిలో అగ్రవర్ణాలు వారు తప్పించుకోవడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో సీపీఐఎం నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

వేలం పాట వాయిదా

నిజామాబాద్ కల్చరల్, జూన్ 4 (ఆంధ్రజ్యోతి): నగరంలోని ప్రసిద్ధ శైవక్షేత్రంగా విరాజిల్లుతున్న శంభులింగేశ్వర ఆలయ ప్రసాదం వేలంపాటను వాయిదా వేస్తున్నట్లు దేవాదాయ శాఖ పరిశీలకురాలు కమల తెలిపారు. బుధవారం దేవాలయ ప్రాంగణంలో వేలంపాట నిర్వహించడానికి జరిగిన సమావేశంలో వేలం పాటకు అధిక సంఖ్యలో వ్యాపారస్తులు రాకపోవడంతో వాయిదా వేస్తున్నట్లు ప్రకటించారు. వేలంపాటను మరొక రోజు నిర్వహించడానికి చర్యలు తీసుకుంటామని ఆమె తెలిపారు. ఈ సమావేశంలో ఆలయ కార్యనిర్వాహణ అధికారి రాములు, ఆలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

అమరవీరుల స్థూపానికి బీసీ, ఎస్సీ, ఎస్టీ అమరవీరుల నామకరణం

సుభాష్‌నగర్, జూన్ 4 (ఆంధ్రజ్యోతి): తెలంగాణ అమరవీరుల స్థూపానికి బీసీ, ఎస్సీ, ఎస్టీ అమరవీరుల స్థూపంగా నామకరణం చేశామని బీసీ,ఎస్సీ,ఎస్టీ జేఏసీ జిల్లా ఇన్‌చార్జి ప్రేమ్‌కుమార్ అన్నారు. జిల్లా కేంద్రంలోని వినాయక్‌నగర్‌లో గల తెలంగాణ అమరవీరుల స్థూపానికి బుధవారం బీసీ, ఎస్సీ, ఎస్టీ అమరవీరుల స్థూపంగా తెల్లని అక్షరాలతో లిఖించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణలో అమృతం అగ్రవర్ణాలకు, విషం అనగారిన వర్గాలకు వెళ్తుందన్నారు. తెలంగాణ ఉద్యమంలో బలై పోయిన అమరవీరులంతా 99శాతం బీసీ, ఎస్సీ, ఎస్టీ పేద ప్రజలేనని, అధికారంలోకి వచ్చిందంతా అగ్రకుల దొరలేనని అన్నారు. ఈ కార్యక్రమంలో ధర్మసమాజ్ పార్టీ రాష్ట్ర కార్యదర్శి సుమన్ మహారాజ్, జిల్లా అధ్యక్షులు మహిపాల్ మహరాజ్, బీసీ,ఎస్సీ,ఎస్టీ జేఏసీ జిల్లా ప్రతినిధులు ప్రశాంత్, మండల అధ్యక్షులు మహిపాల్, ముఖ్యనాయకులు గోపి, మోహన్, ఆత్మగౌరవ్ తదితరులు పాల్గొన్నారు.

డిగ్రీ పరీక్షలలో ఒకరి డిబార్

డిచ్‌పల్లి, జూన్ 4 (ఆంధ్రజ్యోతి): తెలంగాణ యూనివర్సిటీ పరిధిలో డిగ్రీ రెగ్యులర్, బ్యాక్‌లగ్ పరీక్షలు బుధవారం ప్రశాంతంగా జరిగాయని ఆడిట్‌సెల్ డైరెక్టర్ ప్రొ.ఘంట చంద్రశేఖర్ తెలిపారు. ఉమ్మడి జిల్లా పరిధిలో 31పరీక్ష కేంద్రాలలో పరీక్షలు జరిగాయని ఘంట చంద్రశేఖర్ తెలిపారు. ఉదయం జరిగిన 4వ సెమిస్టర్, 5వ సెమిస్టర్ బ్యాక్‌లకు పరీక్షలకు 1817 విద్యార్థులకు గాను 1684 హాజరయ్యారు. 133 గైర్హాజరయ్యారు. మధ్యాహ్నం సెమిస్టర్ పరీక్షలకు 1482గాను 1378 హాజరయ్యరని, 104 గైర్హాజరయ్యారని చంద్రశేఖర్ తెలిపారు. మోర్తాడ్ డిగ్రీ కళాశాల పరీక్ష కేంద్రంలో ఒకరు డిబార్ అయినట్లు ఆడిట్ సెల్ డైరెక్టర్ పేర్కొన్నారు.

దళితరత్న అవార్డు గ్రహీతకు సన్మానం

డిచ్‌పల్లి, మే 4 (ఆంధ్రజ్యోతి): మండలంలోని ధర్మారం గ్రామ పంచాయతీ కార్యాలయంలో దళిత రత్న అవార్డు అందుకు మాజీ సర్పంచ్ సోమ్‌నాథ్‌ను బుధవారం డీఎల్పీవో శ్రీనివాస్, ఎంపీడీవో భుక్యలింగం, కార్యదర్శి బాలక్రిష్ణ, డీసీసీ డెలిగెట్ వాసుబాబు, ఘనంగా శాలువతో సన్మానించి అభినందించారు. ఈ అవార్డు ద్వారా దళితులను సామాజిక వర్గాల అభ్యున్నతికి కృషి చేస్తానని పేర్కొన్నారు.

పెరిగిన కౌలు ధరలు

(ఐదో పేజీ తరువాయి)

ఆధారపడి పంటలు వేయడం ఎక్కువగా పత్తి, మొక్కజొన్న సాగుచేస్తుండడంతో ఈ విధమైన కౌలు ఒప్పందాలు జరుగుతున్నాయి. ఈ ప్రాంతంలో బోర్లు ఉన్నా 20వేలకు మించి కౌలు పెట్టడం లేదు. భీమ్‌గల్, సిరికొండ, ధర్పల్లి, ఇందల్వాయి మండలాల పరిధిలో కౌలు ధరలు 30వేల వరకు ఎకరానికి ఒప్పందాలు జరుగుతున్నాయి. పసుపు పండించే ఆర్మూర్ డివిజన్‌లోని అన్ని మండలాల పరిధిలో కౌలు ధరలు ఎకరాకు 35వేల నుంచి 40వేల వరకు ఒప్పందాలు జరుగుతున్నాయి. మూడు పంటలు పండించే రైతులు బోర్‌వేల్‌తో పాటు కాల్వల పారకం ఉంటే ఈ ధరలు పెడుతున్నారు. నీటి వసతి లేని భూములకు మాత్రం 20వేల వరకు పెట్టి కౌలు తీసుకుంటున్నారు. వానాకాలంలో మొక్కజొన్న, పత్తి వేసే రైతులు యాసంగిలో శనగ పంట వేస్తారు. మంచు ఆధారంగా శనగ పండుతుండడం వల్ల కౌలు రేట్లు తక్కువగా ఉన్నాయి. వరి పండే భూములకు మాత్రం ఎక్కువగా కౌలు పెరిగింది. ఉమ్మడి జిల్లా పరిధిలో గత ఏడాదితో పోలిస్తే వెయ్యి నుంచి 5వేల వరకు ఈ కౌలు పెరిగింది. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన తర్వాత కౌలు రైతులను ఆదుకుంటామని, మిగతా రైతుల్లాగే రైతు భరోసాతో పాటు రుణాలు ఇస్తామని ప్రకటించింది. అధికారుల లెక్కల ప్రకారం ఉమ్మడి జిల్లా పరిధిలో సుమారు 40వేలకు పైగా కౌలు రైతులు ఉన్నట్లు తెలుస్తోంది. వీరిలో కొంతమందికి ఒకటి నుంచి రెండు ఎకరాల వరకు సొంత భూములు ఉండగా మిగతా రైతులకు ఎలాంటి భూములు లేకుండానే కౌలుకు తీసుకుని వ్యవసాయం చేస్తున్నారు. భూ భారతి చట్టాన్ని తీసుకువచ్చి ప్రస్తుతం అమలు చేస్తుండడంతో కౌలుకు ఇచ్చే రైతులు కూడా అన్ని పాటిస్తూ ఒప్పందాలను చేసుకుంటున్నారు. ఎక్కడా కౌలు రైతులకు రాసి ఇవ్వడం లేదు. మౌకిక ఒప్పందాల ద్వారానే భూములను ఇస్తున్నారు. భూ భారతి చట్టంలో కౌలు రైతులకు కొన్ని నిబంధనలు తీసుకురావడం వల్ల భూములు ఉన్న రైతులు కౌలు రైతుకు గుర్తింపు ఇస్తే తమ భూములు వారి పేరిట బదలాయించబడతాయని భయంతో మౌకిక ఒప్పందాలను చేసుకుంటున్నారు.

అధికారుల కృషి వల్లే పెరిగిన బ్యాంకు ఆడిట్ స్కోర్

(ఐదో పేజీ తరువాయి)

అందిస్తున్న సేవలకు గాను ఐఎస్‌వో ధ్రువీకరణ పత్రం బ్యాంకుకు వచ్చిందన్నారు. జాతీయ బ్యాంకుల్లాగానే ప్రమాణాలు పాటిస్తూ ఖాతాదారులకు సేవలు అందించడం వల్ల ఇది సాధ్యమైందని ఆయన తెలిపారు. ఈ సమావేశంలో బ్యాంకు సీఈవో నాగభూషణంతో పాటు బ్యాంకు డైరెక్టర్లు, అధికారులు పాల్గొన్నారు.

బీజేపీలోకి పద్మశాలీ సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు

జక్రాన్‌పల్లి, జూన్ 4 (ఆంధ్రజ్యోతి): అర్బన్ ఎమ్మెల్యే ధన్‌పాల్ సూర్యనారాయణ, బీజేపీ జిల్లా అధ్యక్షుడు దినేష్ కులాచారి సమక్షంలో బుధవారం సికింద్రాపూర్ మాజీ ఉపసర్పంచ్, పద్మశాలి జిల్లా ఉపాధ్యక్షుడు లోలం జగదీశ్ చేరారు. లోలం జగదీశ్‌కు నిజామాబాద్ అర్బన్ ఎమ్మెల్యే ధన్‌పాల్ సూర్యనారాయణ పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ప్రధాని నరేంద్రమోదీ చేస్తున్న అభివృద్ధి పనులకు ఆకర్షితులై పార్టీలో చేరినట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల బీజేపీ అధ్యక్షుడు కన్నెపల్లి ప్రసాద్, రూరల్ పద్మశాలి సంఘం అధ్యక్షుడు వాసు, చక్రపాణి, తదితరులు పాల్గొన్నారు.

బోధన్‌లో స్కానింగ్ సెంటర్ సీజ్

బోధన్‌రూరల్, జూన్4 (ఆంధ్రజ్యోతి): బోధన్ పట్టణంలోని క్లారిటి సిటి స్కానింగ్ రోగ నిర్ధారణ కేంద్రాన్ని బుధవారం డిప్యూటీ డీఎంహెచ్‌వో డాక్టర్ సమత, డాక్టర్ ప్రవీణ్, వేణుగోపాల్ ఆకస్మికంగా సందర్శించారు. ఈ సమయంలో క్లారిటి సిటి స్కాన్ సెంటర్‌లో కన్సల్టెంట్ డాక్టర్ కూడా లేరని వాస్తవానికి ఇది రిజిస్ట్రేషన్ చేయబడలేదని వారు పేర్కొన్నారు. తనిఖీల్లో ఇక్కడ ఎటువంటి రికార్డ్స్, రిజిస్టర్లు కూడా అందుబాటులో లేవన్నారు. ఇక్కడ రేట్ల వివరాలు కూడా పొందుపర్చలేదని, యజమాని కూడా అందుబాటులో లేరన్నారు. ఈ డయాగ్నోస్టిక్ సెంటర్ తాత్కాలికంగా సీజ్ చేస్తున్నామని వారు పేర్కొన్నారు. ఈ తనిఖీల్లో హెల్త్ సూపర్‌వైజర్ నిర్మల, రవి, హెచ్‌ఈవో దేవేందర్, డీఈవో ఈతరాతో వైద్య సిబ్బంది తదితరులున్నారు.

ఉమ్మెడలో చెక్కుల పంపిణీ

నందిపేట, జూన్ 4 (ఆంధ్రజ్యోతి): మండలంలోని ఉమ్మెడలో బుధవారం బాధిత కుటుంబాలకు ముఖ్యమంత్రి సహయ నిధి చెక్కును కాంగ్రెస్ మండల అధ్యక్షుడు మంద మహిపాల్, ఎంపీటీసీ మాజీ సభ్యుడు దూడ వెంకటేష్ అందజేశారు. అనారోగ్యంతో బాధ పడుతున్న బాధితుడు ఈర్ల నాగన్నకు రూ. 26వేలు చెక్కును ఆస్పత్రి ఖర్చుల నిమిత్తం పంపిణీ చేశారు. అలాగే చాకలి పద్మకు రూ. 36వేలు చెక్కును అందజేశారు.

చికెన్ ధరలు

రకం	లైవ్	విత్‌స్కిన్	స్కిన్‌లెస్
సుగుణ (కిలో)	రూ.110	రూ.190	రూ. 220
వెన్‌కాబ్(కిలో)	రూ.120	రూ.200	రూ. 230

బంగారం ధరలు

బిస్కెట్ (10 గ్రా.)	ఆర్నమెంట్(10 గ్రా.)	వెండి(10 గ్రా.)
రూ.97,500	రూ.90,000	రూ.1035

సినిమా గైడ్ నిజామాబాద్

పీవీఆర్ మల్టీప్లెక్స్.. వేణుమాల్

స్క్రీన్-1 : మిషన్ ఇంపాజిబుల్ (ఇంగ్లీష్) (10.40, 7.20)
: ఫైనల్ డిస్టనేషన్ బ్లడ్ లైన్స్ (తెలుగు) (2.10)
: శుభం (4.40)
: బూల్ చౌక్ మాఫ్ (హిందీ) (10.50)
స్క్రీన్-2 : సింగిల్ (11.00, 1.45, 7.45)
: బూల్ చౌక్ మాఫ్ (హిందీ) (4.35) : థగ్ లైఫ్ (10.35)
స్క్రీన్-3 : కరాటే కిడ్ లెజెండ్స్ (తెలుగు) (11.10)
: షష్టిపూర్తి (1.25) : భైరవం (4.35)
: కరాటే కిడ్ లెజెండ్స్ (ఇంగ్లీష్) (7.45)
: థగ్ లైఫ్ (10.35)
స్క్రీన్-4 : ఫైనల్ డిస్టనేషన్ బ్లడ్ లైన్స్ (తెలుగు) (10.30, 7.50)
: శుభం (1.30) : థగ్ లైఫ్ (4.25) : ఖలేజా (10.20)

ఉషాప్రసాద్ మల్టీప్లెక్స్..

స్క్రీన్-1 : థగ్ లైఫ్ (1.25, 7.35, 10.40)
: సింగిల్ (4.30)
స్క్రీన్-2 : ఖలేజా (10.30, 4.30, 10.30)
: భైరవం (1.30, 7.30)
స్క్రీన్-3 : లవ్ కరూ యార్ (హిందీ) (11.00)
: నారీవేట (1.30)
: ఘటికాచలం (4.30)
: షష్టిపూర్తి (7.20, 10.20)

లలితామహల్ : భైరవం (11.15, 2.15, 6.15, 9.15)
దేవి : కరాటే కిడ్ లెజెండ్స్ (11.15, 2.15, 6.15, 9.15)
నటరాజ్ : ఖేసరి చాప్టర్-2 (11.15, 2.15, 6.15, 9.15)
విజయ్ : థగ్ లైఫ్ (11.15, 2.15, 6.15, 9.15)

- నిజామాబాద్ అర్బన్